# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

అనంతపురం | శ్రీ సత్యసాయి

గురువారం | 05 సెప్టెంబర్ 2024 | పేజీలు 14





## అంత ర్రాష్ట్ర గంజాయి ముఠా అరెస్టు

- గంజాయి అమ్ముతూ పట్టుబడిన ఐదుగురు ముఠా సభ్యులు
- 7 కేజీల గంజాయి రెండు సెల్ ఫోన్లు స్వాధీనం.
- జిల్లాలో గంజాయి నిర్మూలించే విధంగా పోలీసుల పటిష్ట చర్యలు : జిల్లా ఎస్పీ వి.రత్న

04



రైతు ఉత్పత్తిదారుల

# సంస్థలకు చేయూత నిద్దాం

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి

**అనంతపురం మేజర్ న్యూస్ :** జిల్లా సాయి పర్యవేక్షణ కోరం (డి ఎం సి) సమావేశం రైతు ఉత్పత్తిదారుల సంస్థలు (ఎఫ్పిఓ) కొరకు ప్రభుత్వం నుండి అందే ఆర్థిక సహాయానికి సహకరించి రైతు ఉత్పత్తి దారుల సంఘాలకు సంపూర్ణమైన సహకారం అందించే దిశగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పేర్కొన్నారు.బుధవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవిన్యూ భవనంలో జిల్లాలోని అగ్రికల్చర్, హార్టికల్చర్, మార్కెటింగ్,కో-ఆపరేటివ్, ఫిషరీస్, హ్యాండ్లూమ్, రైతు ఉత్పత్తి దారుల సంస్థలు, ఆర్ డి టి సంస్థ,రెడ్స్ సంస్థ, కార్డ్ సంస్థ తదితర ఎఫ్పిఓ కొరకు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, మాట్లాడుతూ.. జిల్లాలోని ఉత్పత్తిదారుల సంఘాల సేవలు అభినందనీయకమైన తెలిపారు. నాబార్డ్ అధికారులను ఈ సంవత్సరానికి సంబంధించిన వార్షిక నివేదిక తయారుచేసి పంపాలని సూచించారు. దానిని పూర్తి చేయు విధంగా మనకు ఒక దిశ నిర్దేశం ఉంటుందని టార్గెట్ ని పూర్తి చేయడానికి పనిచేసే విధంగా తయారు కావాలని అధికారులకు తెలిపారు. వ్యవసాయ అనుబంధ శాఖలైన అగ్రికల్చర్ హార్టికల్చర్, ఉద్యానవన, మార్కెటింగ్ కో-ఆపరేటివ్ ఫిషరీస్ హ్యాండ్లూమ్ తదితర శాఖల వారు ప్రభుత్వం నుండి అందే ఆర్థిక సహాయానికి సహకరించి ఎఫ్పిఓ ల సంపూర్ణమైన సహకారం అందించే దిశగా కృషి చేయాలన్నారు. సంఘాల ద్వారా తయారుచేసిన

మిగతా 03 ▸▸









## అంధ వృద్ధుడికి నిత్య సురభి ట్రస్ట్ చేయూత..



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్. ఎస్. నిర్మల మురళి కళ్ళు లేని రామదాసు అనే వృద్ధుడికి 33 రకాల నిత్యవసరాలు అందించారు. స్టాలిన్ నగర్ లో రామదాసు అనే వృద్ధుడు ఒంటరిగా ఉంటాడు. ప్రస్తుతం ఇతనిని వారి తమ్ముని కుమారుడు కుల్లాయప్ప చూసుకుంటున్నాడు. ఇబ్బందుల్లో ఉన్న రామదాసు పరిస్థితిని గమనించిన నిర్మల మురళి బుధవారం నిత్యవసర సరుకులను స్టాలిన్ నగర్ కు వెళ్లి అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రామదాసుకు ఉండటానికి కూడా ఇల్లు లేని పరిస్థితిలో రేకుల షెడ్డు కింద ఉన్నాడని తెలిపారు. దాతల సహకారంతోనే ఇవాళ నిత్యావసరాలు అందించామని, మరింత మంది దాతలు ముందుకు వస్తే షెడ్డు నిర్మించి ఇవ్వటానికి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు లక్ష్మీనారాయణ, సాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నారా లోకేష్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో వరద బాధితులకు ఆహారం పంపిణీ



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** అనంతపురము జిల్లాకి చెందిన నారా లోకేష్ అభిమాన సంఘం జాతీయ అధ్యక్షుడు ఆనంద్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళగిరి నియోజకవర్గంలోని తాడేపల్లి మండలం పెనుమాక గ్రామం ఇందిరానగర్ నందు ఆహార పంపిణీ కార్యక్రమం నిర్వహించబడినది. తాడేపల్లి మండల రెవెన్యూ డిపార్ట్మెంట్ వారి సహకారంతో ఇటీవల సంభవించిన వరద ముంపు ఎక్కువగా గురైన కొండవీటి వాగు దగ్గర ఉన్న ఇందిరానగర్ లో దాదాపు 200 కుటుంబాలకు ఆహార పంపిణీ కార్యక్రమం జరిగినది. అనంతపురము జిల్లా నుంచి వచ్చి ఇక్కడ చేస్తున్న సామాజిక కార్యక్రమాలను స్థానికులు అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక రెవెన్యూ సిబ్బంది మల్లికార్జున రెడ్డి, ఇందిర, గ్రామ సచివాలయ సిబ్బంది, అనంతపురము జిల్లాకు చెందిన టిడిపి సీనియర్ నాయకులు దబ్బర నారాయణ, బ్రాహ్మణపల్లి ఆనంద్, మహేంద్ర, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జాతి నిర్మాత గురువును గౌరవిద్దాం..

### ఎస్ ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** సెంట్రల్ యూనివర్సిటి అభివృద్ధికి విశేష కృషి చేస్తున్న ఉపాధ్యాయులకు జాతీయ ఉపాద్యాయ దినోత్సవం సందర్భంగా సత్కారం ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ, ప్రగతి పథం యూత్ అసోసియేషన్,మై భారత్ యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ, మై గవర్నమెంట్, ఆధ్వర్యంలో జాతీయ ఉపాద్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆంధ్రపదేశ్ సెంట్రల్ యూనివర్సిటి విద్యార్థుల యొక్క అభివృద్ధికి కృషి చేస్తున్న అధ్యాపకులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎస్.ఎస్.బి.ఎన్ విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ పతికి రమేష్ నారాయణ, జాతీయ యువజన అవార్డు గ్రహీత బిసాతి భరత్, ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపకులు సుంకర రమేష్ రాష్ట్రపతి అవార్డు గ్రహీతలు బిసాటి జీవన్ కుమార్ జయమారుతి పాల్గొని సెంట్రల్ యూనివర్సిటి ఉపకులపతి ఆచార్య ఎస్. ఏ. కోరి ని, డీన్ ఆచార్య షీలా రెడ్డి , రాజనీతి శాస్త్ర విభాగాధిపతి ఆచార్య జి. రామ్ రెడ్డి, మేనేజ్మెంట్ విభాగాధిపతి ఆచార్య హనుమ కెన్నెడీ, విజిటింగ్ ప్రొఫెసర్ వి. వి. ఎన్.రాజేంద్ర ప్రసాద్ గరికపాటి గురజాడ ను అలాగే ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. సి.ఆర్. దివాకర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాల్గొన్న



అతిథులు మాట్లాడుతూ.. ప్రపంచం లో అన్ని వృత్తులలో కెల్లా ఉపాద్యాయ వృత్తి ఎంతో గొప్పదని పేర్కొన్నారు. అలాగే ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5వ తేదిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని పురస్కరించుకుని జాతీయ ఉపాద్యాయ దినోత్సవంను నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. అలాగే ఉపాద్యాయ వృత్తి అనేది ఎంతో మంది విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపుతున్నారని పేర్కొన్నారు.

కార్యక్రమంలో మాకే నామ్ ఏక్ పేడ్ నినాద స్ఫూర్తి తో కేంద్రీయ విద్యాలయ విద్యార్థి ఎస్.నవని యూనివర్సిటి ఆవరణలో మొక్కను నాటడం జరిగింది కార్యక్రమంలోఎస్ ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ సభ్యులు జగ్గ రఘు , ప్రగతి పథం యూత్ అసోసియేషన్ సభ్యులు వై. పవన్ , రెడ్ క్రాస్ వాలంటీర్ మహేంద్ర , రాజ పాల్గొన్నారు.

## లింగ నిర్ధారణ నిరోధక చట్టంపై విద్యార్థులకు అవగాహన

### ఆడపిల్లను పుట్టనిద్దాం, చదవనిద్దాం, ఎదగనిద్దాం

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఆడ, మగ పిల్లలు ఇద్దరూ సమానమే అన్న భావన తల్లిదండ్రులు కలిగి ఉండాలని, ఆడపిల్లల పట్ల వివక్ష చూపడం సరైన విధానం కాదని ఆరోగ్య విద్యా బోధకులు యు. వెంకటరమణ తెలిపారు. జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు వైద్యాధికారి డాక్టర్ పి.వి అనికేత్ ఆధ్వర్యంలో పెద్ద కౌకుంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని బూదగవి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు లింగ నిర్ధారణ నిరోధక చట్టం, ( పి. సి.పి. ఎన్. డి.టి - 1994 చట్టం ) బేటి బచావో, బేటి పడావో కార్యక్రమం పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆరోగ్య విద్యా బోధకులు యు. వెంకటరమణ మాట్లాడుతూ ఆడ, మగ పిల్లల నిష్పత్తిలో తేడాలు ఉండకూడదని, ఆడపిల్లల సంఖ్య మగ పిల్లల సంఖ్య కన్నా తక్కువగా ఉండటం వల్ల భవిష్యత్తులో అనేక రకాల సమస్యలు ఉత్పన్నమవుతాయని సూచించారు. ఆడ శిశువు పుడితే వివక్ష చూపరాదని, ప్రస్తుతం ఆడపిల్లలకు అన్ని రంగాల్లో ప్రత్యేక అవకాశాలు ఉన్నాయని, వాటిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. కొంతమంది తల్లిదండ్రులు మగ పిల్లల పట్ల మోజుతో గర్భంలో ఉన్నది ఆడ శిశువు అని తెలుసుకొని బృణ హత్యలకు పాల్పడుతున్నారని, ఇలాంటి చర్యలు తీవ్రమైన నేరమని, అలాంటి వాటికి తీవ్రమైన శిక్షలు ఉన్నాయని గుర్తు చేశారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మగ పిల్లవాడే వారసుడుగా ఉండాలన్న



అపోహలు, మూఢనమ్మకాలు బలంగా నాటుకుపోయినట్లు గుర్తు చేశారు. రేపటి భావి భారత పౌరులుగా తమ తల్లిదండ్రులతో పాటు కుటుంబాన్ని, సమాజాన్ని మార్చడం తమ వంతు బాధ్యతగా భావించాలని చెప్పారు. తల్లిదండ్రులు ఆడబిడ్డను వారసురాలిగా భావించినప్పుడే స్త్రీల నిష్పత్తి మగవారితో సమానమవుతుందని తెలిపారు. స్త్రీల నిష్పత్తిని పెంచడం కోసం కేంద్ర ప్రభుత్వం బేటి పడావో, బేటి బచావో కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు గుర్తు చేశారు. మానవజాతి మనుగడలో స్త్రీల పాత్ర అపారమని, స్త్రీని అనగదొక్కి అవమానపరచడం అనాగరిక చర్యగా వివరించారు. బృణ హత్యలకు ఒడిగట్టి సమాజాన్ని అమ్మలేని అనాధగా మారుస్తున్నారని, స్త్రీ తల్లిగా, భార్యగా, సోదరిగా కావాలి, కూతురు మాత్రం అవసరం లేదన్న అపోహను విడనాడాలన్నారు. ఆడబిడ్డను పుట్టనిద్దాం, ఎదగనిద్దాం, చదవనిద్దాం అన్న నినాదాన్ని సమాజానికి విస్తృతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఎం విజయభాస్కర్, ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి, ఆరోగ్య సహాయకులు ప్రసాద్ రావు, ఎంఎల్హెచ్పి ప్రియాంక, ఏఎన్ఎం షబానా బేగం, అంగన్వాడి కార్యకర్త ఉలిగేశ్వరి, ఆశా కార్యకర్తలు మల్లమ్మ, లాల్ బి, ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## వినాయక మండపాల ఏర్పాటుకు... ఆన్లైన్ అనుమతులు పొందాలి

### తహశీల్దార్ ఎస్.మహబూబ్ బాషా



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణముతో పాటు మండల వ్యాప్తంగా వినాయక మండపాల ఏర్పాటుకు నిర్వాహకులు ఆన్లైన్ అనుమతులు పొందాలని ఉరవకొండ తహసిల్దార్ ఎస్. మహబూబ్ బాషా, ఉరవకొండ అర్బన్ సీఐ సురేష్ బాబు తెలిపారు. బుధవారం సంబంధిత శాఖల అధికారులతో కలిసి స్థానికత తాసిల్దార్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ మండపాల ఏర్పాటుకు అన్ని రకాల అనుమతులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. పోలీసు, అగ్నిమాపక, పంచాయితీ, విద్యుత్ శాఖల నుంచి ఏకకాలంలో అనుమతి ఇవ్వడం ఆన్లైన్ విధానమని గుర్తు చేశారు. వినాయక మండపాలు ఏర్పాటు చేయాలనుకునే ఉత్సవ కమిటీ నిర్వాహకులు 7995095800 మొబైల్ నెంబర్ కు వాట్సప్ ద్వారా హాయ్ అని మెసేజ్ పంపిస్తే విధి విధానాలు తెలుస్తాయన్నారు. గణేష్ ఉత్సవ్ నెట్ అనే వెబ్సైట్ లో కార్యనిర్వాహకుల వివరాలు నింపి సబ్మిట్ చేయాలి. కార్యాలయాల చుట్టూ తిరగకుండా ప్రభుత్వం తీసుకొచ్చిన సింగిల్ విండో విధానాన్ని ప్రజల సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గణేష్ ఉత్సవ కమిటీ సభ్యుల వివరాలు, మండపం ఏర్పాటు చేయు ప్రదేశం, ఏ పోలీస్ స్టేషన్ పరిధిలోకి వస్తుంది, విగ్రహం ఎత్తు, విగ్రహ ప్రతిష్ట, నిమజ్జనం, నిమజ్జన సమయం, వాహన వివరాలు తెలపాలన్నారు. ఇలాంటి వివరాలను నమోదు చేసి దరఖాస్తు చేయాలని సూచించారు. దరఖాస్తు సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓ కి వెళుతుందని తెలిపారు. సదరు ఎస్హెచ్ఓ ఆధ్వర్యంలో రెవెన్యూ, అగ్నిమాపక, విద్యుత్తు, శాఖల సిబ్బంది మంటపు ప్రదేశాన్ని సందర్శించి, ఏర్పాట్లను పరిశీలించి, అనుకూలమైన వాతావరణం ఉంటే అనుమతికి అవసరమైన రుసుం వివరాలు తెలియజేస్తారని చెప్పారు. నిర్వాహకులు వారికి దగ్గరలో ఉన్న మీసేవ కేంద్రాల్లో తాగిన రుసుము చెల్లించి ఆ రసీదును వెబ్సైట్లో అప్లోడ్ చేస్తే, ఎస్ హెచ్ ఓ వాటిని పరిశీలించి వెంటనే యు ఆర్ కోడితో కూడిన నిరభ్యంతర రసీదు ఇస్తారని, రసీదును వినాయక మండపంలో ఉంచాలని గుర్తు చేశారు.

**నిమజ్జన పెన్నానది పరిశీలన :** వినాయక చతుర్థి సందర్భంగా వినాయక విగ్రహ నిమజ్జనం జరిగే ప్రదేశాలను తాసిల్దార్ ఎస్ మహబూబ్ బాషా, అర్బన్ సీఐ సురేష్ బాబు బుధవారం పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్, మండల పరిషత్ పరిపాలన అధికారి వి. జయ రాములు, వీఆర్వో పెన్నోబులేసు తో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అనంతపురం బళ్లారి ప్రధాన జాతీయ రహదారి చిన్న ముష్టూర్ సమీపంలో ఉన్న హంద్రీనీవా కాలువను పరిశీలించారు. అదేవిధంగా పెన్నహోబిలం మీదుగా మధ్య పెన్నార్ డ్యాం వైపు వెళ్లే హెచ్.ఎల్.సి కాలువ, అదేవిధంగా పెన్నా నది పరివాహక ప్రాంతాన్ని పరిశీలించారు.



పెన్నా నది పరిసర ప్రాంతాలను పరిశీలించి, అక్కడ నిర్వహించే ఏర్పాట్లు గురించి అధికారులు సమీక్షించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సాహితి, ఉపతహసిల్దార్ హరిప్రసాద్, రెవిన్యూ సిబ్బంది సాయి వంశీకృష్ణ, అగ్నిమాపక సిబ్బంది, విద్యుత్తు, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

## నేటి నుంచి శ్రీ విఘ్నేశ్వర దేవాలయంలో వినాయక చవితి వేడుకలు

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** స్వస్తిశ్రీ క్రోధి నామ సంవత్సర భాద్రపద శుద్ధ విదియ గురువారం నుండి భాద్రపద శుద్ధ షష్టి సోమవారం వరకు ఐదు రోజులు వినాయక చవితి వేడుకలు నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. బెలుగుప్ప గ్రామం నందు కొలువు దీరిన శ్రీ విఘ్నేశ్వర దేవాలయంలో పూజ కార్యక్రమాలు విదియ గురువారం నాడు ఆలయ గోపురం పై కలశ ప్రతిష్ట మరియు హోమములు తదియ శుక్రవారం నాడు పంచామృతాభిషేకం తీర్థ ప్రసాద వినియోగం చవితి శనివారం గణపతికి విశేష పూజలు, రజిత కవచ అలంకారంలో దివ్యదర్శనం, పంచమి ఆదివారం నాడు గణపతికి అభిషేకాలు స్వామివారి దర్శనం, షష్టి సోమవారం స్వామి వారికి అభిషేకంలు అర్చనలు అన్న ప్రసాద వితరణ మరియు లడ్డు ప్రసాదం వేలం, అనంతరం గణపతి ప్రతిమ ఊరేగింపు తదనాంతరం నిమజ్జనం కార్యక్రమంతో వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహిస్తామని, కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వినాయకుని కృప ఆశీర్వాదాలు పొందవలెనని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.



# విధి నిర్వహణలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- డిఎల్‌డిఓ శంకర్

కుందుర్పి, మేజర్ న్యూస్ : విధి నిర్వహణలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని డివిజన్ లెవెల్ అభివృద్ధి అధికారి జి శంకర్ అధికారులకు సూచించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు కళ్యాణదుర్గం డివిజనల్ లెవెల్ డెవలప్ మెంట్ అధికారి శంకర్ మండలంలో బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎంపీడీవో లక్ష్మీనరసింహ అధ్యక్షతన ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన అధికారుల సమీక్ష సమావేశంలో తహశీల్దారు శ్రీనివాసులుతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో జరుగుతున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పీపుల్స్ గ్రీవెన్స్ ప్రొడ్యూసర్ సిస్టంలో వచ్చిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిశీలించి, విధించిన కాలపరిమితి లోపల లబ్ధిదారులు సంతృప్తి చెందేలాగా పరిష్కరించే చర్యలు తీసుకోవాలన్నారు. సచివాలయ సిబ్బంది హాజరు, వారి పనితీరు, ప్రగతి నివేదికల ఆధారంగా పరిశీలించారు. సచివాలయం సేవలు ప్రజలకు అందించే వివరాలు ఆరా తీశారు. మండలంలో జరుగుతున్న జలజీవన్



మిషన్, పల్స్, ఫీవర్ సర్వేల ప్రగతిని, పిఆర్వన్ యాప్, మంచినీటి ట్యాంకుల శుభ్రం, క్లోరినేషన్ చేయడం కాలువలో పూడికతీత కార్యక్రమాల ప్రగతిని సమీక్షించారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు రాకుండా ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వ్యాధుల వల్ల వచ్చే నష్టాలపై ఆరోగ్యశాఖ సిబ్బంది ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. ఆయా పంచాయతీలలో దోమలు పెరగకుండా వ్యాధుల నివారణలో భాగంగా పాగింగ్ యంత్రాలకు పనిపెట్టాలన్నారు. మండలంలో 99.39% పింఛన్ల పంపిణీ జరిగిందని, సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ లక్ష్మీనరసింహ, డాక్టర్ అనూష, ఏపీవో ఓబిరెడ్డి, పంచాయితీ కార్యదర్శులు, వైద్యశాఖ, సచివాలయ సిబ్బంది, ఉపాధి హామీ ఉద్యోగులు పాల్గొన్నారు.

## చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న యువకుడు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : జీవితంపై విరక్తి చెంది యువకుడు హరిజన మర్రి స్వామి( 21) చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని దుద్దేకుంట గ్రామంలో మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, ఏఎస్ఐ రాందాస్ తెలిపిన వివరాలు మేరకు దుద్దేకుంట గ్రామానికి చెందిన మృతుడు హరిజన మరి స్వామి ఆటో నడుపుకుంటూ కుటుంబాన్ని పోషించేవాడు అని, మృతుడుకి తరచూ మూర్ఛ వ్యాధి వస్తుండదంతో ఎంతమంది రైతుల దగ్గర వైద్యం చేయించిన మూర్ఛ వ్యాధి నయం కాకపోవడంతో జీవితంపై విరక్తి చెంది తల్లిదండ్రులు నిద్రిస్తున్న సమయంలో మృతుడు మర్రి స్వామి ఊరి బయట చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. కుమారుడు మృతి చెందడంతో తల్లిదండ్రులు బంధువులు కన్నీరు మున్నీరై భోరున విలపించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కళ్యాణదుర్గం ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు. మృతుని తండ్రి హరిజన రామాంజనేయులు ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ రాందాస్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతామన్నారు.

## పోషక విలువలతో కూడిన సమతుల ఆహారం తీసుకోవాలి

ఉరవకొండ, మేజర్ న్యూస్ : గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు రక్తహీనత నిర్మూలనకు తాజా ఆకుకూరలు, కూరగాయలతో కూడిన సమతుల ఆహారాన్ని తీసుకోవాలని సిహెచ్ఓ నాగ రంగయ్య, ఆరోగ్య విద్యా బోధకులు ఎస్. ఎండి షఫీ, ఐసిడిఎస్ సూపర్వైజర్ రబియాబి తెలిపారు. బుధవారం ఆమిద్యాల లో పోషకాహార మాసోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలకు రక్తహీనత నిర్మూలన పట్ల అవగాహన కల్పించారు. సూపర్వైజర్ రబియా మాట్లాడుతూ ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, మాంసకృతులతో కూడిన పౌష్టికాహారాన్ని తీసుకోవాలని తెలిపారు. అంగన్వాడి కేంద్రంలో అందించే పోషకాహార కిట్ ను సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. సి హెచ్ ఓ నాగ రంగయ్య మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతను అలవర్చుకోవాలని, క్రమం తప్పకుండా ఐరన్ పోలిక్ మాత్రలు వాడాలని సూచించారు. హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్.ఎండి షఫీ మాట్లాడుతూ బాల్య వివాహాల వలన అమ్మాయిల్లో అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని, దీంతో అవి రక్త హీనతకు కారణమవుతాయని సూచించారు. ఆడపిల్లలు నిర్ణిత వయసులో పెళ్లిళ్లు చేసుకోవాలని అవగాహన కల్పించారు. అంగన్వాడీ కార్యకర్త రంగమ్మ పోషకాహార ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ శేఖర్, సిహెచ్ఓ భారతి, ఏఎన్ఎం కోమల పాల్గొన్నారు.





## అధికారులు శభాష్... 100% పింఛన్ పంపిణీ... అధికారులకు సన్మానం

కుందుర్పి, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న పింఛన్ పంపిణీలో 100% పింఛన్ పంపిణీ చేసిన పలువురు అధికారులను కళ్యాణదుర్గం డివిజన్ డెవలప్మెంట్ అధికారి శంకర్ సన్మానించారు. మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన అధికారుల సమీక్ష సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వృద్ధాప్య, వికలాంగ, వితంతువులకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పంపిణీ చేస్తున్న పింఛన్ల పంపిణీలో మండలంలో 100% పంపిణీ పూర్తి చేసిన పలువురు అధికారులను పనితీరును ప్రశంసించారు. విధి నిర్వహణలో అధికారులు కష్టపడి పనిచేయాలన్నారు. సెప్టెంబర్ నెలలో 100% పింఛన్ పంపిణీ చేయడం, తక్కువ కాలంలో ఎక్కువ పంపిణీ శాతం పింఛన్ అందించిన అధికారులైన కరిగానిపల్లి పంచాయతీ కార్యదర్శి రాజేష్, కుందుర్పి ఆర్బికే అధికారి అపర్ణ, బెస్తరపల్లి హరినాథ్‌లను డిఎల్డిఓ దుశ్శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో లక్ష్మీనరసింహ, డాక్టర్ అనుష వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కృష్ణాపురం, నిజవళ్లిలో విలువల బడులు ప్రారంభం



కుందుర్పి, మేజర్ న్యూస్ : విద్యార్థులకు విద్యతో పాటు నైతిక విలువలు, సామాజిక బాధ్యతను నేర్పించి వారిని ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా సమాజ క్రాంతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా విలువల బడులను నిర్వహిస్తున్నదని అందులో భాగంగా బుధవారం కృష్ణాపురం, నిజవళ్ళి గ్రామాలలో నూతనంగా విలువల బడులను ప్రారంభించామని సమాజ క్రాంతి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ఎస్కే లెనిన్ బాబు తెలిపారు. రెండు సంవత్సరాలుగా విలువల బడులు విద్యార్థులలో ఉన్నతమైన ఆలోచనలు నింపుతూ వారిని మంచి మార్గంలో నడిపిస్తున్నాయని, మంచి విద్యార్థులుగా, పర్యావరణ పరిరక్షకులుగా, సమాజ సేవకులుగా విలువలబడి విద్యార్థులు స్ఫూర్తిదాయకమైన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, విద్యార్థుల్లో వస్తున్న మంచి మార్పులు చూసి తల్లిదండ్రులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రతి గ్రామంలోనూ విలువలబడి అవసరమని మరిన్ని విలువల బడుల నిర్వహణకు సామాజిక బాధ్యతగల వ్యక్తులు సహాయం అందించాలని కోరారు. అదేవిధంగా సమాజ క్రాంతి చారిటబుల్ ట్రస్ట్, విలువల బడుల తరపున ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కేరళ రాష్ట్రాలలో వరద బాధితులకు 60 వేల రూపాయలను అందిస్తున్నట్లు తెలిపారు. వరద బాధితులకు తమ వంతు సహాయంగా 37వేల రూపాయలను అందించిన విలువలబడి ఉపాధ్యాయులను, విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు.

## రైతు ఉత్పత్తిదారుల సంస్థలకు చేయూత నిద్దాం

▸▸ మొదటి పేజీ తరువాయి



వస్తువులని ప్రదర్శించి, అమ్మకాలను ప్రోత్సహించే విధంగా ఒక స్టాల్స్ ని ఏర్పాటు చేసే విధంగా చూడాలని, ఈ తయారు చేసిన వస్తువులను ప్రతి తయారుచేసిన సంఘాలకు అవకాశం వచ్చే విధంగా రొటేషన్ పద్ధతిలో అవకాశం కల్పించే విధంగా ఉండాలన్నారు. దీనికి సంబంధించి ఎక్కడ ఏర్పాటు చేయాలని విషయాన్ని పరిశీలించాలని సంబంధిత అధికారులకు తెలిపారు.ఈ సందర్భంగా ఎఫ్ పి ఓ ల సమస్యలను తెలపగా,వాటి పరిష్కారానికి ప్రభుత్వ నియమ నిబంధన ప్రకారం కృషి చేయాలని సంబంధిత అధికారులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్డిటి, రెడ్స్, కార్డ్స్ ఉత్పత్తిదారుల తయారుచేసిన వేరుశనగ చిక్కి( పప్పులు) వేరుశనగ చిక్కి( నువ్వులు,) మసాలా వేరుశనగ విత్తనాలు, రాగి బిస్కెట్స్, రాగి ఉప్మా రైతు తదితర రైతు నేస్తం ఫుడ్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ స్థాపించిన అరునిత ఫ్యాక్టరీలో చేయబడిన ఉత్పత్తులను పరిశీలించారు. రెడ్స్ సంస్థ ప్రమోట్ చేసిన అనంత మహిళా రైతుల ఉత్పత్తిదారుల సంఘం చే కురుగుంట బనానా ఫైబర్ ద్వారా దారం తీసిపలు రకాలు వస్తువులను తయారు చేయడం చాలా కొత్తదనంగా ఉందని ఇలాంటి మంచి ఆలోచనలు చేయాలని ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని తెలిపారు. ఇలాంటి వారికి శిక్షణ తరగతులు నిర్వహించేలా చూడాలన్నారు.

ఈ సందర్భంగా గార్లదిన్నె మండలం,కోటంక రైతు ఉత్పత్తిదారుల పరస్పర సహాయ సహకార సంఘం మరియు వసంత భర్త నాగరాజు కళ్యాణ్ దుర్గం మండలం పాలవాయి రైతు ఉత్పత్తిదారుల సహాయ సహకార సంఘం వారికి నాబార్డు ద్వారా అందించిన బొలెరో మొబైల్ వ్యాన్ ను పరిశీలించి వారితో మాట్లాడడం జరిగింది. ఈ వాహనం ఎలా ఉందని, వాహన నిర్వహణ మంచిగా చేయాలని అంతా మంచి జరుగుతుందని చెప్పారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ,జిల్లా పరిషత్ సీఈవో ఓబులమ్మ,హార్టికల్చర్ డిడి నరసింహారావు, నాబార్డ్ డీడీఎం అనురాధ, ఏడి మార్కెటింగ్ చౌదరి, ఎల్ డిసిఓ అరుణ కుమారి, మత్స్యశాఖ అధికారులు, ఎల్‌డిఎం నర్సింగ రావు ఆర్డిటి సంస్థ తరఫున మురళి, రెడ్స్ సంస్థ భానుజ, కార్డ్ సంస్థ నిర్మల, ఎఫ్‌బిఓలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన తహశీల్దారుగా పదవి బాధ్యతలు చేపట్టిన షర్మిల



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయం నందు నూతన తహసిల్దార్ గా సి షర్మిల బుధవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ కర్నూలు జిల్లా తుగ్గిలి మండలం నుండి బదిలీపై బెలుగుప్ప తహసిల్దార్ గా పదవి బాధ్యతలు చేపట్టామన్నారు. ప్రజలు రైతులు సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. తహసిల్దార్ సిబ్బంది, డిప్యూటీ తహసిల్దారు హుస్సేన్ పీరా, ఆర్ఐ నగేష్ బాబు, నూతన తహసిల్దార్ సి. షర్మిలకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ శర్మ, వీఆర్వోలు ఎర్రి స్వామి, గోవిందప్ప, రాజశేఖర్, బొమ్మన్న, ఎర్రి స్వామి, చంద్రశేఖర్, హనుమంతరావు, వెన్నెల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన తహశీల్దారును మర్యాదపూర్వకంగా కలిసిన మండల టిడిపి నాయకులు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయం నందు నూతన తహసిల్దార్ గా సి. షర్మిల పదవీ బాధ్యతలు చేపట్టారు. విషయం తెలుసుకున్న మండల టిడిపి నాయకులు నూతన తహసిల్దార్ గా నియమితులైన సి షర్మిలను మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ మండలంలోని సమస్యలను మీ దృష్టికి తీసుకొస్తే వాటిని పరిష్కరించేందుకు మీ వంతు కృషి చేయాలని తెలిపారు. స్పందించిన తహసిల్దార్ ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే వాటిని పరిష్కరించేందుకు తమ వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ ప్రసాదు, టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున, ఉపాధ్యక్షులు పెద్ద తిప్పయ్య, సర్పంచులు రామ్మోహన్ చౌదరి, వెంకట నాయుడు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్పత్తుల మార్కెటింగ్‌కు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తాం

- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి
- కూడేరు మండలంలోని ముద్దలాపురం వద్దనున్న సెకండరీ ప్రాసెసింగ్ సెంటర్‌ను సందర్శించిన జిల్లా కలెక్టర్



అనంతపురం మేజర్ న్యూస్: ఉత్పత్తుల మార్కెటింగ్ కు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి. పేర్కొన్నారు. బుధవారం కూడేరు మండలంలోని ముద్దలాపురం గ్రామం వద్దనున్న రైతు నేస్తం ఫుడ్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ ను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సెకండరీ ప్రాసెసింగ్ సెంటర్‌లో తయారు చేసే ఉత్పత్తుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అక్కడ ఏర్పాటు చేసిన మిషనరీలు, బిస్కెట్స్, చిక్కి, తదితర ఉత్పత్తుల వివరాలు, వెంటనే సిద్ధం చేసుకునే, వెంటనే తినగలిగే ఉత్పత్తుల వివరాలు, ఉత్పత్తులు ఎక్కడికి సరఫరా చేస్తారు, తదితర వివరాలను రైతు నేస్తం ఫుడ్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ సిఈఓ వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో పండుతున్న చిరుధాన్యాలతో సెకండరీ ప్రాసెసింగ్ సెంటర్‌లో తయారు చేసే ఉత్పత్తులకు మార్కెటింగ్ చేయాలని, ఇందుకోసం అధికారులందరికీ తెలియజేసి ఉత్పత్తులను ప్రోత్సహిస్తామన్నారు. ఈనెల 5వ తేదీ నుంచి 22వ తేదీ వరకు దులీప్ ట్రోఫీలో భాగంగా నగరంలోని ఆర్డిటి స్పోర్ట్స్ విలేజ్ లో నిర్వహించే క్రికెట్ మ్యాచ్ గ్రౌండ్ లలో కూడా ఉత్పత్తులను అమ్మాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎఫ్ ఏకాలజీ సెంటర్ డైరెక్టర్ మల్లారెడ్డి, రైతు నేస్తం ఫుడ్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ సీఈఓ మురళీకృష్ణ, నాబార్డు డిడిఎం అనురాధ, తహసిల్దార్ మహబూబ్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన కౌన్సిలర్ విజయ్ కుమార్



తాడిపత్రి మేజర్ న్యూస్: తాడిపత్రి పట్టణంలో పౌష్టికాహారమా సోత్స వాలను నందలపాడు-2 అంగన్వాడి కేంద్రంలో బుధవారం నిర్వహిం చారు. సెప్టెంబర్ 1 నుండి 30 వరకు జరిగే పౌష్టికాహార మహోత్స వాల్లో భాగంగా నందలపాడు సెక్టార్ పరిధిలోని అంగన్వాడి కేంద్రంలో గర్భవతులకు శ్రీమంతం నిర్వహించారు. గర్భవతులు 12మంది, బాలింతలు 14, మందికి కౌన్సిలర్ విజయకుమార్ చేతుల మీదగా కోడిగుడ్లను పంచడం జరిగింది. గర్భవతులను ఉద్దేశించి కౌన్సిలర్ విజయకుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం అందించే ఈ ఆహార పదార్థాల ద్వారా గర్భవతులకి ప్రోటీన్ కాల్షియం మరియు రక్తం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆరోగ్య కేంద్రం డాక్టర్ ముస్కిన్ వలి, కమ్యూనిటీ ఆర్గనైజర్ శంకర్, ఏఎన్ఎం భాను, అంగన్వాడీ టీచర్ అనిత, మహిళా పోలీస్ ప్రసన్న, పావురాల శీన ,పాల్గొన్నారు.

## గర్భస్థ లింగ నిర్ధారణ నిరోధక చట్టంపై అవగాహన

ఉరవకొండ, మేజర్ న్యూస్ : సమాజంలో ప్రతి ఒక్కరు ఆడ, మగ ఇద్దరు సమానమే అన్న భావన కలిగి ఉండాలని, లింగ నిష్పత్తిలో తేడాలు ఉండరాదని, మగ పిల్లల సంఖ్య పెరిగి, ఆడపిల్లల సంఖ్య తగ్గడం వల్ల భవిష్యత్తులో అనేక అనర్థాలకు దారితీస్తుంది సిహెచ్ఓ నాగ రంగయ్య, ఆరోగ్య విద్యా బోధకులు ఎస్. ఎండి షఫీ తెలిపారు. బుధవారం రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆమిద్యాలలో గర్భస్థ లింగ నిర్ధారణ నిరోధక చట్టం (పి. సి.పి.ఎన్.డి.టి1994 ) పట్ల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సమాజంలో ఆడపిల్లల ఆవశ్యకత గురించి వివరించారు. కొంతమంది మగ పిల్లల పట్ల మోజుతో గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించి, ఆడ శిశువు అని తెలుసుకొని భ్రూణ హత్యలకు పాల్పడుతు న్నారని, ఇలాంటివి శిక్షార్హమైన నేరమని గుర్తు చేశారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, వీటివల్ల చిన్న వయసులోనే గర్భం దాల్చి, కాన్పులు జరిగి, అమ్మాయిల ఆరోగ్యం క్షీణిస్తోందని చెప్పారు. అమ్మాయిలు చదువుపై దృష్టి సారించాలని, పెళ్లికి తొందర పడరాదని తెలిపారు. గ్రామంలో గర్భస్థ లింగ నిర్ధారణ నిరోధక చట్టంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ శేఖర్, సిహెచ్ఓ భారతి, ఏఎన్ఎం కోమల, ఆశాలు పాల్గొన్నారు.



తల్లిదండ్రుల కలలే రాబడిగా పుట్టుకొస్తున్న అకాడమీలు...

ఇంటర్మీడియట్, పోటీ పరీక్షల కోచింగ్‌కు ఏడాదికి ఒకటిన్నర నుంచి రూ. 2లక్షల వరకు వసూలు...

ఎలాంటి అనుమతులు లేకుండా యదేచ్ఛ దోపిడీకి తెగబడుతున్న ఆ నాలుగు అకాడమీలు...

విద్యా శాఖలో క్రైమ్‌కు ప్రేరేపించే వ్యవహారం మరో కథనంలో...

# అన్నీ అనధికారమే..!

ఆర్ఐఓ నాయక్ సార్ జర దృష్టి సారించండి..






అనుమతులు అన్న పదానికి వారికి అర్థమే తెలియదు. అన్నీ అనధికారమే. ఫ్లెక్సీల ఏర్పాటు నుండి తరగతి గదుల నిర్వహణ వరకు గందరగోళమే. రెగ్యులర్ ఇంటర్ మీడియట్ కోర్స్ తో పాటు ఐఐటి - జేఈఈ అడ్వాన్స్, జె ఈ ఈ మెయిన్స్, నీట్, ఏఐఎంఎస్ కోచింగ్ ఇష్టామంటూ అధికారికంగా ఎలాంటి అనుమతి లేకుండా యదేచ్ఛ దోపిడీకి తెగబడుతున్నాయి ఆ నాలుగు అకాడమీలు. తల్లిదండ్రుల కలలే వారికి రాబడి. ఇంటర్మీడియట్ కు సంబంధించి కోచింగ్ ఫీజు, ఇతర పోటీ పరీక్షలకు తర్ఫీదు రుసుము, బయట కాలేజ్ ఫీజ్, పుస్తకాలు ఈ విధంగా ఏడాదికి ఒకటిన్నర నుండి రెండు లక్షల రూపాయల వరకు వసూలు చేస్తున్నారు.

అనంతపురం విద్య, మేజర్ న్యూస్

**లేని డిమాండ్ సృష్టించేందుకు ఎంట్రన్స్ పరీక్షలు..**

అనంతపురం గుల్జార్ పేట, ఆదిమూర్తి నగర్, రెండవ రోడ్, అరవింద్ నగర్ లోని అకాడమీలు ఇవి ఏదో ఆకాశం నుండి ఊడి పడినట్లు.. వీరు చదువుల తల్లికి దత్తపుత్రులైనట్లు.. ఇక్కడ చదివిన ప్రతి ఒక్కరూ ఐఐటి, నీట్ లో ది బెస్ట్ ర్యాంకులు సాధించినట్టు కలరింగ్ ఇస్తారు. విద్యార్థులను బట్టీ పట్టించడం తప్ప వీరి గొప్పతనం ఏమీ లేదన్నది పూర్వ విద్యార్థుల అనుభవ సారాంశం. అయితే లేని డిమాండ్ సృష్టించేందుకు ఎంట్రన్స్ పరీక్షలు నిర్వహించి బాగా చదివే విద్యార్థులను వీరు ఎంపిక చేసుకుంటారు. మరి బాగా చదివే విద్యార్థులతో వీరు ఏమి అద్భుతాలు సాధించినట్లు. చదువులో అంతో ఇంతో వెనుకబడిన విద్యార్థులతో అద్భుతాలు సాధిస్తే అది గొప్పతనం అవుతుంది కానీ.. మన పిల్లలు బాగా చదివేటప్పుడు వీరికి లక్షల లక్షలు పెట్టి.. ఒత్తిడిని భరించి, వీరి పబ్లిసిటీ కోసం మన పిల్లలు ర్యాంకుల రేసులో పరిగెత్తినట్టు ఉంటుంది వ్యవహారం.

**ఆర్ఐఓ నాయక్ సార్!! జర దృష్టి సారించండి..!!**

పోటీ పరీక్షలకు తర్ఫీదు ఇవ్వడం పక్కన ఉంచితే. ఎలాంటి అనుమతులు లేకుండా రెగ్యులర్ ఇంటర్మీడియట్ ఎంపీసీ, బైపీసీ కోర్సులను ఈ అకాడమీలలో ఏ విధంగా బోధిస్తారు. ఎలాంటి అనుమతులు లేని అకాడమీ లపై జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులకు తెలియదా.. తెలిసిన తెలియనట్టు ఉన్నారా..? అమ్యామ్య మత్తులో జోగుతున్నారా..? ఇలాంటి ప్రశ్నలకు సమాధానం రీజనల్ ఇంటర్మీడియట్ బోర్డ్ అధికారులు చెప్పాల్సి ఉంది. అలా చెప్పకుండా తప్పించుకుంటే అవినీతి మరకలను అంటించుకోక తప్పదు. ఆర్ ఐ ఓ నాయక్ సార్ జర దృష్టి సారించండి.

**విద్యా శాఖలో క్రైమ్‌కు ప్రేరేపించే వ్యవహారం మరో కథనంలో..**

ఇంటర్మీడియట్ విద్యలోకి చొరబడిన ఈ నాలుగు అకాడమీలు ఏ విధంగా నిబంధనలకు తూట్లు పొడిచి ప్రత్యక్ష క్రైమ్‌కు ప్రేరేపిస్తున్నాయో "నేటి దినపత్రిక సూర్య" మరో కథనంలో సవివరంగా ప్రచురిస్తుంది.

## అంతర్రాష్ట్ర గంజాయి ముఠా అరెస్టు

- గంజాయి అమ్ముతూ పట్టుబడిన ఐదుగురు ముఠా సభ్యులు
- 7 కేజీల గంజాయి రెండు సెల్ ఫోన్లు స్వాధీనం.

జిల్లాలో గంజాయి నిర్మూలించే విధంగా పోలీసులు పటిష్ట చర్యలు : జిల్లా ఎస్పీ వి.రత్న

ఈ కేసులో కీలకంగా పనిచేసిన సిఐ , సిబ్బందిని అభినందించిన ఎస్పీ



హిందూపురం మేజర్ న్యూస్: అంతర్ రాష్ట్ర గంజాయి ముఠా సభ్యులు గంజాయి విక్రయిస్తుండగా వారి వద్ద నుండి ఏడు కేజీలు గంజాయితో పాటు ఐదుగురిని అరెస్టు చేసి రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ వి. రత్న వెల్లడించారు. హిందూపురం రూరల్ పోలీస్ స్టేషన్లో బుధవారం మీడియా సమావేశంలో కేసు వివరాలను ఎస్పీ , డీఎస్పీ తో కలిసి కేసు వివరాలు వెల్లడించారు. జిల్లాలో గంజాయి పూర్తిగా నిర్మూలించే విధంగా చర్యలు చేపట్టడమే గాక గంజాయి విక్రయదారులపై ఉక్కు పాదం మోపుతామని జిల్లా ఎస్పీ వి. రత్న హెచ్చరించారు. ఎస్పీ తెలిపిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.హిందూపురము రూరల్ మండలం, గోళ్ళాపురం ఇండస్ట్రియల్ ఏరియా లో అక్రమంగా గంజాయి సరఫరా, అమ్ముతున్నారు అని రాబడిన సమాచారం మేరకు శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పి వి.రత్న ఆదేశాల మేరకు శ్రీ సత్య సాయి జిల్లా ఏ ఎస్ పి అడ్మిన్ ఆర్ల శ్రీనివాసులు పర్యవేక్షణలో హిందూపురము డీఎస్పీ కేవీ మహేష్ ఆధ్వర్యంలో రూరల్ ఇన్స్పెక్టర్ సి.ఆంజనేయులు నేతృత్వంలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి గంజాయి విక్రయిస్తున్న 5 గురు అంతర్రాష్ట్ర ముఠా సభ్యులను 7, కేజీలు గంజాయి పట్టుకోవడంతోపాటు, రెండు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. గోళాపురం ఇండస్ట్రియల్ ఏరియా లో గంజాయిని అమ్ముతున్న 1). సుమంత్ కుమార్ సింగ్(24) తండ్రి సురేందర్ సింగ్, మాత్ యోగింద్ర గిరి గ్రామము, బలియా జిల్లా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రం ప్రస్తుతం నెంబర్:751, నాల్గవ బ్లాక్, కోరమంగల, బెంగళూరు, కర్ణాటక రాష్ట్రం,2). పేరు రజ్జన్, వయస్సు( 43 )తండ్రి హీరలాల్, చిర్ గాన్ గ్రామము, ఝూన్సీ జిల్లా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రం,3). దీపక్ కుమార్ ఝ (34 ) తండ్రి లక్ష్మీకాంత్ ఝ,చంద్రియన్ గ్రామము, సహర్స జిల్లా, బీహార్ రాష్ట్రం, 4).మురళి మోహన్ రెడ్డి( 38) తండ్రి లేట్ వెంకటరెడ్డి, సడ్లపల్లి గ్రామము, హిందూపురం టౌన్, 5). కృష్ణ రాయ్ (45), తండ్రి రతన్ రాయ్, సివన్ గ్రామము, బసంత్ పూర్ జిల్లా, బీహార్ రాష్ట్రం అను వారిని అరెస్టు చేయడం జరిగింది. అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 7.00 కేజీ ల గంజాయిని , మొబైల్ ఫోన్ లను సీజ్ చేసి వారిని రిమాండ్ కు తరలించడమైనది. ఈ కేసు నేపథ్యం లో కీలకంగా వ్యవహరించిన సిఐ ఆంజనేయులు,, పోలీస్ సిబ్బంది రాము, రంగా, సునీల్, సత్యనారాయణ, సిబ్బందిని ఈ సందర్భంగా ఎస్పీ అభినందించారు.

# బీజేపి బలంగా ఉంటేనే దేశం బలంగా ఉంటుంది

**-సభ్యత్వ నమోదులో మాజీ ఎమ్మెల్యే కాపు**




**ధర్మవరం మేజర్ న్యూస్:** దేశం లో బిజెపి బలంగా ఉంటేనే దేశం శక్తి వంతంగా ఉంటుంది అని మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్ర రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి బాలకృష్ణ యాదవ్, యస్సి మోర్చా అధ్యక్షులు దేవానంద్ అన్నారు. బుధవారం ధర్మవరం పట్టణం లో ఏర్పాటు చేసిన జిల్లా సభ్యత్వ నమోదు ప్రారంభ కార్యక్రమం జిల్లా అధ్యక్షులు జి. యం. శేఖర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఒక సిద్ధాంతం కోసం పనిచేసే పార్టీ అన్నారు. సమాజం లోని చిట్ట చివరి వ్యక్తి కి కూడా సంక్షేమ ఫలాలు అందించడమే బిజెపి లక్ష్యం అన్నారు. బీజేపి 18 కోట్ల సభ్యత్వం తో ప్రపంచంలో నే అతిపెద్ద పార్టీ అన్నారు.సత్యసాయి జిల్లా లో అత్యధిక సభ్యత్వ నమోదు చేయాలని కోరారు.మంత్రివర్యులు సత్యకుమార్ ధర్మవరం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు కాబట్టి ధర్మవరం నియోజకవర్గాన్ని రాష్టంలో నే మొదటి స్థానం లో నిలబెట్టాలని కోరారు.ఈ కార్యక్రమం లో జాతీయ కౌన్సిల్ సభ్యులు సతీష్,ప్రధాన కార్యదర్శులు అమర్, మేకల శ్రీనివాస్ సభ్యత్వ నమోదు జిల్లా ప్రముఖ్ రమణ మూర్తి,సహ ప్రముఖ్ సాకే. ఓబిలేసు,జిల్లా ఉపాధ్యక్షులు జింకా చంద్రశేఖర్,చంద్ర, ఎం.పి.పి.ఆదినారాయణ,అసెంబ్లీ కన్వీనర్ గోపాల్ రెడ్డి, గుండా పుల్లయ్య,గిర్రాజు నగేష్, ప్రకాష్నాయుడు,మహాలక్ష్మి,భక్తవస్థలం,సాదిక్,నబిరసూల్, కార్తీక్, కావేటి. మల్లికార్జున, కొండమీద రాయుడు,మంజునాథ్, మల్లికార్జున, నవీన్,ప్రవీణ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## శిల్ప గురు అవార్డు గ్రహీతకు సన్మానం



**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరం మండలం నిమ్మలకుంట గ్రామానికి చెందిన తోలుబొమ్మల కళాకారిణి శ్రీమతి దళవాయి శివమ్మకు 'శిల్ప గురు' జాతీయ అవార్డు దక్కడం పట్ల మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రతినిధులు బుధవారం సన్మానించారు. నిమ్మలకుంట గ్రామంలోని ఆమె ఇంటికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా, మంత్రి తరపున హరీష్, మల్లికార్జున షీల్డు అందజేసి, జాతీయ అవార్డు రావడం సంతోషకరమని ఈ అవార్డు అందడం తోలుబొమ్మల కళాకారులకు,ముఖ్యంగా రాయలసీమ కళాకారులకు గర్వకారణమని తెలిపారు. ఇలాంటి కళలను కాపాడుకునేందుకు ఆమె చేస్తున్న సేవలను అభినందిస్తూ శివమ్మ లాంటి వారి స్పూర్తితో యువత ప్రాచీన కళలను కాపాడుకునే చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు డి.చెర్లోపల్లి నారాయణస్వామి కట్టుబడి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు

## సీజనల్ వ్యాధులపై అవగాహన పెంపొందించుకోవాలి



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** ప్రస్తుతం వర్షాలు పడుతున్న సందర్భంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసర ప్రాంతాలలో పరిశుభ్రతతో శుభ్రంగా ఉంచుకోవాలని సర్పంచ్ గంగాదేవి నరసింహమూర్తి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని పాపిరెడ్డిపల్లిలో అవగాహన సదస్సు నిర్వహించారు. సర్పంచ్ గంగాదదేవీ నరసింహమూర్తి, మాట్లాడుతూ సిజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, చికెన్ గున్యా, టైఫాయిడ్, మలేరియా జ్వరాల నుండి పిల్లలు పెద్దలు జాగ్రత్తలు వహించాలని, మన పరిసరాలు శుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. సర్పంచ్ వైద్య సిబ్బంది, పారిశుధ్య కార్మికులు, ఆశా వర్కర్లతో గ్రామాన్ని సందర్శించి, ప్రజలకు అవగాహన కల్పించడమే కాకుండ, ఇంటింటికి వెళ్ళి ప్రజలకు సీజనల్ వ్యాధుల పై అవగాహన కల్పించారు. అంతేకాకుండ గ్రామంలోని ప్రతి వీధిలో ఉన్న మురికి కాలువలు శుభ్రం చేయించి, శానిటేషన్ చేయించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రామాంజినేయులు, వైద్య సిబ్బంది రవికుమార్, వైద్య సిబ్బంది, ఆశావర్కర్లు, పారిశుధ్య కార్మికులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## 14న జాతీయ మెగా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

**-సీనియర్ సివిల్ జడ్జి, న్యాయ విజ్ఞాన సదస్సు చైర్మన్ ఏ గీతా వాణి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణములోని కోర్టులో ఈనెల 14వ తేదీ (రెండవ శనివారం) జాతీయ మెగా లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జ్ ఏ. గీతావాణి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ అదాలత్ కార్యక్రమమును ఏపీ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ అమరావతి ఆదేశాలు ప్రకారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కక్షిదారులు, పోలీసులు, న్యాయవాదులు, బ్యాంకు రుణం పెండింగ్ ఉన్నవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ లోక అదాలతో రాజీ కాదగ్గ సివిల్ క్రిమినల్ తో పాటు ఇతర కేసులు పరిష్కరించుకోవాలని తెలిపారు. రాజీమార్గమే రాజమార్గమని తెలిపారు. పోలీసులు, న్యాయవాదులు, కక్షిదారులు కూడా ఈ లోక్ అదాలతో విజయవంతం అయ్యేవిధంగా సహకరించాలని తెలిపారు.

## ఏకగ్రీవంగా ఎన్నికైన వైద్య నారాయణ ధన్వంతరి ఉత్సవ కమిటీ

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా స్థానిక ధర్మవరం పట్టణం లక్ష్మి చెన్నకేశవపురం నందు నాయిబ్రాహ్మణ సోదరులు సమావేశమై ప్రతి సంవత్సరం ధన్వంతరి జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలనే ఉద్దేశ్యంతో శ్రీ వైద్య నారాయణ ధన్వంతరి ఉత్సవ కమిటీ గౌరవాధ్యక్షులుగా పసులూరి శివ శంకర, కడియాల తిరుపతయ్య, అధ్యక్షులు బూరగ ధనుంజయ, ఉపాధ్యక్షులు కడియాల నారాయణ స్వామి, ప్రధాన కార్యదర్శి తాడిమర్రి రామకృష్ణయ్య, ఉపకార్యదర్శి గొడ్డుమర్రి శ్రీనివాసులు, కోశాధికారి కొడవండ్లపల్లి జనార్దన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కోనాపురం సాయిప్రసాద్ ను, గౌరవ సలహాదారులుగా దామోదర్, మాల్యావంతం చలపతి ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అని నా ఈ బ్రాహ్మణ సంఘం నాయకులు తెలిపారు.ఇందుకుగాను నాయిబ్రాహ్మణ సోదరులు హర్షం తెలియజేస్తూ అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు తాడిమర్రి రాము, గొడ్డుమర్రి ఆనంద్, దేవరపల్లి శివయ్య, కొడవండ్లపల్లి శ్రీనివాసులు, కడియాల మహేష్, రెడ్డిపల్లి వెంకటరమణ, పెద్దకోట్ల బాల యోగా నంద పాల్గొన్నారు.



## ఉప ముఖ్యమంత్రికి ధన్యవాదాలు

**-గోనుగుంట్ల భూషణ్ ఉమ్మడి అనంతపురం జిల్లా సర్పంచ్ల సంఘం అధ్యక్షులు**



**బత్తలపల్లి మేజర్ న్యూస్:** కృష్ణ, విజయవాడ చుట్టుపక్కల ప్రాంతాలు వరదలకు ప్రభావితమైన 400 పంచాయతీలపై వరద ముంచెత్తడంపై ఒక్కో పంచాయతీకి లక్ష చొప్పున నాలుగు కోట్లు విరాళం ప్రకటించిన పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ . ఈ నిధులు పారిశుద్ధం స్ట్రీట్ లైట్స్ బ్లీచింగ్ పౌడర్ డ్రైన్ క్లీనింగ్ కు ఒక ఉపయోగపడతాయి అని తెలియజేశారు విరాళం ప్రకటించడంపై ఉమ్మడి అనంతపురం జిల్లా సర్పంచ్ల సంఘం అధ్యక్షులు గోనుగుంట్ల భూషణ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారికి ధన్యవాదాలు తెలియజేశారు

## ఉషశ్రీకి జిల్లా బాధ్యతలు ..

**– వైసిపి శ్రేణుల అభినందనలు**



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మాజీ మంత్రి నియోజకవర్గ వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీ చరణ్ కు పుట్టపర్తి జిల్లా వైకాపా పార్టీ అధ్యక్షులుగా ప్రకటించడం ఎంతో ఆనంద దాయకమని వైసిపి నాయకులు రమాకాంత్ రెడ్డి మేజర్ పంచాయతీ సర్పంచ్ గంగాదేవి నరసింహమూర్తి, వైస్ ఎంపీపీ వెంకట్ నారాయణ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం డా వైయస్ ఆర్ విగ్రహనికి పాలాభిషేకం చేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రీ జగన్ నమ్మకంతో శ్రీ సత్యసాయి జిల్లా వైసిపి అధ్యక్షరాలు, పెనుకోండ నియోజకవర్గ ఇంచార్జ్ గ ఉషశ్రీ ని నియమించడం ఎంతో ఆనందించదగ్గ విషయం అని, రాబోయే ప్రతి ఎన్నికలలో వైసిపి జెండా ఎగరవేస్తాం అన్నారు. రమాకాంత్ రెడ్డి, వైస్ ఎంపిపి వెంకటనారాయణరెడ్డి మాట్లాడుతూ వైసిపి పార్టి కోసం ఇంక బాగ కష్టపడతాం అని, వర్గాలు, కులాలు మతాలు, గ్రుపులు చూడమనీ, ఇక్కడ వైసిపిలో ఏ గ్రుపులు లేవని, అందరం కలిసి ఉషశ్రీ కోసం పని చేస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో గోవీందమ్మగారీ శ్రీనివాసులు, ఎంపిటిసి పూల నాగప్ప, జగదీష్, ఇమావళి, డాక్టర్ బాబు, ఈశ్వర్ రెడ్డి, ఎల్లారెడ్డి, సూర్యప్రతాప్ రెడ్డి, మురళి, జీపి నరసింహులు తదితరులు పాల్గోన్నారు.

## నిమ్మలకుంట తోలుబొమ్మలకు 'శిల్ప గురు' జాతీయ అవార్డు

**-అవార్డు గ్రహీత కు మంత్రి అభినందనలు**



**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరం మండలం నిమ్మలకుంట గ్రామానికి చెందిన తోలుబొమ్మల కళాకారిణి శ్రీమతి దళవాయి శివమ్మకు కేంద్ర ప్రభుత్వం అందించే 'శిల్ప గురు' జాతీయ అవార్డుకు ఎంపిక కావడం రాష్ట్రానికే గర్వకారణమని మంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. శివమ్మ, తోలుపై అద్భుతంగా రూపొందించిన శ్రీకృష్ణచరిత, ఏడు అడుగుల ఎత్తైన విశ్వరూప హనుమాన్ కళాఖండాలను కేంద్ర జౌళి శాఖ నిర్వహించే శిల్పగురు, జాతీయ చేతివృత్తుల అవార్డు2023 పోటీలకు పంపగా, ఈ అవార్డు శివమ్మకు దక్కింది. ఈ సందర్భంగా శివమ్మకు ఈ అవార్డు అందడం తోలుబొమ్మల కళాకారులకు, ముఖ్యంగా రాయలసీమ కళాకారులకు గర్వకారణమని తెలిపారు. ఇలాంటి కళలను కాపాడుకునేందుకు ఆమె చేస్తున్న సేవలను అభినందిస్తూ, శివమ్మ లాంటి వారి స్పూర్తితో యువత ప్రాచీన కళలను కాపాడుకునే చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు.

## అంగన్వాడీ కేంద్రాలలో పోషకాహార మాసోత్సవాలు





**రొద్దం, మేజర్ న్యూస్ :** రొద్దం మండలంలోని గోనిమేకలపల్లి 1, 2 అంగన్వాడీ కేంద్రాలలో ఐసిడిఎస్ సూపర్వైజర్, బి అనురాధ ఆధ్వర్యంలో పోషకాహర మాసోత్సవాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలు ప్రతి రోజూ గుడ్డు, పాలు, ఆకుకూరలు, కూరగాయలు, పండ్లతో కూడిన మంచి పౌష్టికహారాన్ని తీసుకోవాలని, పుట్టిన బిడ్డలకు వెంటనే ముర్రుపాళ్ళు తాగించాలని, 6 నెలల వరకు కేవలం తల్లి పాలు ఇవ్వాలని, 6 నెలలు నిండినప్పటి నుండి తల్లిపాలతో పాటు అదనపు ఆహరం ఇవ్వాలని, ఉప్పు, కారం, మసాలాలు తగ్గించి అన్ని రకాల ఆహర పదార్థాలను పిల్లలకు తినిపించాలని అలాగే పండ్లు, గుడ్డు, పాలు తినిపించాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో గర్భవతి ఆహ్వానం, పరిశుభ్రత, పిల్లల యొక్క పెరుగుదల, బాలామృతం గురించి అవగాహన కల్పించడం జరిగింది. బాలింత గృహ సందర్శన చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అనితమ్మ, పార్వతి, ఆశ వర్కర్ ఆదిలక్ష్మి, లబ్ధిదారులు పాల్గొన్నారు. మండలంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలలో ఈ కార్యక్రమాలు జరిగాయి.

## పట్టణ బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలుగా లక్ష్మీ గంగాధర్ ఎంపిక



హిందూపురం మేజర్ న్యూస్: శ్రీ సత్య సాయి జిల్లా బిజెపి అధ్యక్షుడు జిఎం శేఖర్ ఆదేశాల మేరకు హిందూపురం పట్టణం బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలుగా లక్ష్మీ గంగాధర్ ను ఎంపిక చేసినట్లుపట్టణ బిజెపి అధ్యక్షుడు కరణం నగేష్ బాబు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భం గా బిజెపి సిద్ధాంతాలకు కట్టుబడి పార్టీ బలోపేతానికి కృషి చేసే నాయకురాలు లక్ష్మీ గంగాధర్ ను పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలుగా నియమించడం జరిగిందని తెలిపారు. జిల్లా అధ్యక్షుడు జిఎం శేఖర్ చేతుల మీదుగా పట్టణ బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు గా లక్ష్మి గంగాధర్ నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా లక్ష్మీ గంగాధర్ మాట్లాడుతూ బిజెపి సిద్ధాంతాలకు కట్టుబడి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. పట్టణ బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలుగా ఎంపిక చేయడానికి కృషిచేసిన జిల్లా అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు,ఇతర బిజెపి నాయకులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

## హెచ్ సిద్దాపురం ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు యూనిఫామ్ అందజేత



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :మండలంలో ని హెచ్ ,సిద్దాపు రం ఉన్నత పాఠశాలలో బుధవా రం నాడు పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు శ్రీ గౌరీ శంకర్ గారి ఆధ్వర్యంలో పాఠశాల యాజ మాన్య కమిటీ చైర్మన్ బి .గంగా ధర్ చేతుల మీదుగా విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రధానోపాధ్యాయులు శ్రీ గౌరీ శంకర్ గారు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ఏకరూప దుస్తులను చక్కగా ఉపయోగించుకోవాలని డొక్కా సీతమ్మ గారి మధ్యాహ్న భోజన పథకం ద్వారా విద్యార్థులకు గుడ్లు, రాగిజావ,చెక్కిలు, మెను తో కూడిన మంచి పౌష్టికాహార భోజనం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర ద్వారా విద్యార్థులకు నోట్ పుస్తకాలు,బూట్లు, బెల్టులు, ప్రభుత్వం అందించిన ప్రతి ప్రయోజనాన్ని విద్యార్థులు చక్కగా ఉపయోగించుకోవాలని వారు ఈ సందర్భంగా విద్యార్థులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు కాంతరాజు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాఠశాల యాజమాన్య కమిటీ వైస్ చైర్మన్ గౌరమ్మ, సభ్యులు రాము నాయక్ ,హనుమంతు, జ్యోతి,లక్ష్మి విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొనడం జరిగింది

## హెచ్ఐవిపై విద్యార్థినులకు అవగాహన

నల్లమాడ, మేజర్ న్యూస్ :ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు బుధవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా ఎయిడ్స్ నివారణ నియంత్రణ సంస్థ, జన జాగృతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని రెడ్డి పల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులకు అవగా హన కల్పించారు. ఈ కార్యక్రమములో భాగముగా హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్ఐవి /ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూడ కుండా సమాజములో కలసి జీవించాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్, క్షయ వ్యాధి సంబందం గురించి, సుఖ వ్యా ధులు, చికిత్స, కండోమ్ యొక్క ఉపయోగము గూర్చి, హెచ్.ఐ.వి మందు లు ,టోల్ ఫ్రీ నెంబర్ 1097 పై అవగాహన కార్యక్రమం నిర్వహిం చడం జరిగింది. ఈ కార్యక్రమానికి రెడ్డిపల్లి హాస్పిటల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్.గణే నాయక్, హైస్కూల్ ఉపాధ్యాయులు,జన జాగృతి ప్రాజెక్టు మేనేజర్ శ్రీనివాసులు శ్రీవాణి,శిల్ప తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## వరద బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వం వైఫల్యం

### – వైసీపీ నాయకులు శివశంకర్ రెడ్డి ఆరోపణ



అమడగూరు, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలు కారణంగా విజయ వాడ, గుంటూరు తదితర ప్రాంతాల్లో వరదలతో లక్షలాది మంది ప్రజానీకం ఆస్తులతో పాటు, ఇల్లు పూర్తిగా వరదలలో కొట్టుకు పోయా యని , దాదాపు 20 మంది సామాన్య ప్రజలు మృత్యువాత పడిన ప్రభుత్వం వరద బాధితులు గాని, మృతుల కుటుంబాలు ను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలమైం దని వైసిపి నాయకులు శివశంకర్ రెడ్డి ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లా డుతూ ఆంధ్రప్రదేశ్ కు తుఫాన్ ముప్పు ఉందని ముందే తెలిసిన ప్రభుత్వం అధికారులను అప్రమత్తం చేయ డంలో నిర్లక్ష్యం వహిం చడం వల్ల ప్రజల ప్రాణాలు, ఆస్తులు ధ్వంసం అయ్యాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విజయవాడ నగరానికి వరద ముప్పు బారిన పడకుండా గ్రేట్ వాల్ నిర్మించి పెద్ద పెను. ముప్పును కాపాడార ని ఆయన గుర్తు చేశారు. వరదలలో చిక్కుకున్న వరద బాధితులకు కనీసం తాగునీరు, భోజనం అందించడంలో కూడా ప్రభుత్వం విఫలమైం దన్నారు. అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జగనన్న పిలుపుమేరకు వైయస్సా ర్సీపి సైనికులు వరద ప్రాంతంలో సహాయ సహకారాలు అందించేందుకు ముందుకు వచ్చిన ప్రతి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, నాయకులకు కార్యకర్తలకు ఆయన అభినందనలు తెలియజేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి వరద బాధితులకు తక్షణ సహాయం తో పాటు, మృతుల కుటుంబా లకు ఆర్థిక సాయం అందజేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## సేద్యం చిత్రం పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



మడకశిర, మేజర్ న్యూస్ : సెప్టెంబర్ 6న విడుదలకు సిద్ధంగా ఉన్న సేద్యం చిత్రం ను బుదవారం అనంతపురం పట్టణం లో ఉన్నటువంటి ఆర్ అండ్ బి వసతీ గృహం లో ఎమ్మెల్యే రాజు సేద్యం చిత్రం ట్రయిలర్ ని వీక్షించారు.అనంతరం పోస్టర్ నీ విడుదల చేశారు. ఆయన చిత్రం గురించి మాట్లాడుతూ, ప్రపంచానికి అన్నం పెట్టే రైతన్నను మనం కాపాడుకోవాలని లేకపోతే ఈ ప్రపంచీకరణకు భవిష్యత్తు లేకుండా పోతుందని ఆయన తెలిపారు. అదే విధంగా గుడిలో దేవుణ్ణి ఏ విధంగా పూజిస్తామో వాళ్ళు పెట్టే ప్రసాదాన్ని స్వీకరించి రెండుచేతులు ఎత్తి మొక్కుతామని అలాగే మనం రైతును కూడా ఆదర్శంగా తీసుకొని అతన్ని కాపాడుకోవాలని ఆయన తెలిపారు. అసలైన దైవం రైతని ఎందుకంటే అతను పంట పండించి ప్రపంచానికి ప్రసాదంలాంటి అన్నం పెడుతున్నాడని కాబట్టి మనమంతా రైతును గుర్తించి, రైతులపై జరుగుతున్న అన్యాయాలను అరికట్టడానికి డైరెక్టర్ చంద్రకాంత్, పసుపులేటి మరియు వారి చిత్ర బృందం అందరూ కలిసి ఈ చక్కటి చిత్రాన్ని తెచ్చినందుకు వారికి ఎమ్మెల్యే రాజు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దర్శకులు చంద్రకాంత్ పసుపులేటి,నటులు పసుపులేటి శ్రీనివాసులు, అసోసియేట్ డైరెక్టర్ చేగువేరా హరి, బాబా ,కర్ణకర్, పాల్గొన్నారు..

## వాటర్ సప్లై కార్మికుల సమ్మెకు అనుమతి ఇవ్వాలని వినతి



**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** శ్రీ సత్యసాయి వాటర్ సప్లై వర్కర్స్ యూనియన్ రేపటినుంచి సమ్మె చేయడానికి పుట్టపర్తి డిఎస్పికి అనుమతి కోసం వినతిపత్రం ఇచ్చారు. బుధవారం ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రేపటినుండి పుట్టపర్తి మున్సిపల్ కార్యాలయం ప్రక్కన న్యూ సంపునందు టెంట్ వేసుకొని సమ్మె కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. సత్య సాయి వాటర్ సప్లై కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ సమ్మె నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో సీఐటీయు నాయకులు పైపల్లి గంగాధర్, పెడబల్లి బాబా, మరియు సత్యసాయి వాటర్ సప్లైజిల్లా గౌరవ అధ్యక్షులు లక్ష్మీనారాయణ, సత్యసాయి వాటర్ సప్లై యూనియన్ నాయకులు మధు ప్రభు, , తదితర వాటర్ సప్లై నాయకులు పాల్గొన్నారు..

## నేత్రదానం చేద్దాం.. ఇద్దరికి ప్రపంచాన్ని చూసే అవకాశం కల్పిద్దాం

### – తహశీల్దార్ సౌజన్య లక్ష్మి



లేపాక్షి మేజర్ న్యూస్: మండల కేంద్రమైన లేపాక్షి లో ఉన్న ఆశ్రయ సేవాట్రస్ట్ లో బుధవారం నేత్రదాన పాక్షికోత్సవం అదేవిధంగా పౌష్టికాంశ ఆహారాల వారోత్సవాల సందర్భంగా అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి తహసిల్దార్ సౌజన్య లక్ష్మి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ చనిపోయిన అనంతరం మన నేత్రాలని మట్టి పాలు, అగ్గిపాలు చేయకుండా నేత్ర దానం చేయడం వలన మరో ఇద్దరికి ప్రపంచాన్ని చూసే అవకాశాన్ని ఇవ్వగలమన్నారు. నేత్రదానంపై అందరూ అవగాహన తెచ్చుకోని పాటించాలని చెప్పారు. అదేవిధంగా కుటుంబ సభ్యుల ఆరోగ్య విషయంలో మహిళ ప్రధాన పాత్ర పోషిస్తుంది, మంచి పౌష్టికాహారాన్ని వండి కుటుంబ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలియజేశారు. కేవలం టీవీ సీరియల్ లకే పరిమితం కాకుండా ఆర్థికంగా నిలబడడానికి స్వ ఉద్యోగం ఎంతో అవసరమని తెలియజేశారు. చిన్న ఉద్యోగమైనా పెద్ద ఉద్యోగమైన భార్య భర్తకు గౌరవం ఇవ్వాల్సిందేనని, కుటుంబ ఆరోగ్యం, నెమ్మది ఆడవారి చేతిలోనే ఉంటుందని హితోక్తులు పలికారు. అనంతరం ఆశ్రయ సేవా ట్రస్ట్ ఫౌండర్ నళినాక్షి నేత్రదానం చేయడం అంటే ఏంటి? ఎలా చేయాలి? ఎట్లాంటి జాగ్రత్తలు తీసుకోవాలి ? అని నేత్రదాన వివరణలను ఇచ్చారు. ఇటీవల లేపాక్షిలో నేత్రదానం చేసిన చాకలి గంగమ్మని అభినందించారు. ఈ కార్యక్రమంలో జన శిక్షణ సేవా సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న బ్యూటీషియన్ కోర్స్, టైలరింగ్ కోర్స్ లలో శిక్షణ పొందుతున్న సభ్యులు, స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి వేడుకలను

# ప్రశాంతంగా నిర్వహించుకోవాలి..

**- నిమజ్జనంకు భద్రతాపరంగా పటిష్ట చర్యలు తీసుకుంటాం..- ప్రజలు పోలీసుల నియమ నిబంధనలు తప్పక పాటించాలి..**

**- హిందూపురం అంటే శాంతిపురంగా నిలపాలి.. - పీస్ కమిటీల తో సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ వి.రత్న**

**హిందూపురం మేజర్ న్యూస్:** వినాయక చవితి వేడుకలను ప్రశాంతంగా నిర్వహించుకునే విధంగా అందరూ సహకరించాలని జిల్లా ఎస్పీ వి.రత్న సూచించారు. హిందూపురం పట్టణం లోని కెవిఆర్ ఫంక్షన్ హాల్లో బుధవారం అన్ని మతాల పీస్ కమిటీ సభ్యులు, వినాయక చవితి ఏర్పాట్ల నిర్వాహకులు, పుర ప్రముఖులు ,స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులతో ఎస్పీ వేడుకలపై సమావేశం నిర్వహించారు.వినాయక చవితి ఉత్సవాల ఏర్పాట్లు, నిమజ్జనం సమయంలో



తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలపై డీఎస్పీ కెవి .మహేష్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వి.రత్న మాట్లాడుతూ గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని వినాయక చవితి వేడుకలు అందరూ బాగా జరుపుకోవాలని, మన దేశ సంస్కృతి ఎంతో గొప్పదని అన్ని మతాలవారు కలిసి ఉండే దేశం అంటే ఒక భారత దేశమే అన్నారు. ఏ ప్రాంతంకి వెళ్లిన, ఎక్కడికి వెళ్లినా అందరి దేవుళ్ళు ఉంటారని, గతంలో పీర్ల పండగను అందరూ కలిసి చేసుకున్నట్లుగా ఇప్పుడు కూడా వినాయక చవతి పండుగ వేడుకలను చేసుకోవాలని ఎస్పీ కోరారు.వినాయక విగ్రహాల ఎత్తు పరిమితికి మించి ఏర్పాటు చేయకూడదని, నిమజ్జనం చేసేటప్పు డు తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు.పండుగ సందర్భంగా డీజే లు వంటివి వాటివి నిర్వహించకుం డా, మహిళలు ,చిన్నారులు, యువత కు కల్చరల్, స్పోర్ట్స్ వంటి కార్యక్రమాలు చేపట్టాలని, వాటి వల్ల ఐకమత్యం చాటుకోవడం జరుగుతుందన్నారు. వినాయకుని ఏర్పాట్లు దగ్గర కరెంటు సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని, ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకొని నిబంధనల ప్రకారం అనుమతి పత్రాలు పొందాలన్నారు.ఫైర్, విద్యుత్, ఆర్ అండ్ బి, తదితర శాఖ అధికారులు అందరూ సహకరించాలని కోరారు. ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటిస్తూ వేడుకను చేసుకోవాలన్నారు.

పోలీసు వారి నిబంధనలను పాట ిస్తూ, వినాయక ఏర్పాట్ల చేసే నిర్వాహకులు అం దరూ పోలీసులకు సహకరించాలని ఎస్పీ కోరారు. గతంలో ఎలా ఉంటే అలా వినాయకుని ఏర్పాట్లు, ఊరేగింపు, నివ ుజ్జనంలు టైం ప్రకారం నిర్వహించాల న్నారు. నిమజ్జనం సందర్భంగా ఎలాంటి సంఘటనలకు తావు లేకుండా హిందూపురం అంటే శాంతి పురంగ నిలపాలని ఎస్పీ సూచించారు.ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటిస్తూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా వేడుకలను ఈ సంవత్సరం కూడా బాగా జరుపుకోవాలని ఎస్పీ కోరారు. ఈ కార్యక్ర మంలో డిఎస్పీ కేవీ మహేష్, ఎస్బి సిఐ బాలసుబ్రమణ్యం రెడ్డి, సిఐలు రాజగోపాల్ నాయుడు, ఆంజ నేయులు, కరీం, అన్ని మతాల పీస్ కమిటీ సభ్యులు ,స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



















**జనం కోసమే సూర్య**

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
**ఎన్. లక్ష్మీనారాయణ**
ఫోన్ నెంబర్ : 63011 07116

**విలేకరులు కావలెను**

నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.

కొత్తచెరువు, కళ్యాణదుర్గం, శెట్టూరు,
కంబదూరు, బ్రహ్మసముద్రం, గుంతకల్లు
రూరల్, ముదిగుబ్బ, ఓడి చెరువు, ఎన్‌పి
కుంట, గాండ్లపెంట, తలుపుల,
విడపనకల్లు, వజ్రకరూరు, అమరాపురం,
రొళ్ల, గుడిబండ, అగళి


## వాహనాలు తనిఖీ చేసిన పోలీసులు

బుక్కపట్నం మేజర్ న్యూస్ : బుక్కపట్నం మండల కేంద్రంలో బుధవారం సాయంత్రం ఎన్ హెచ్ 342 ప్రధాన రోడ్డు నందు గల నాగానంద స్వామి ఆశ్రమం వద్ద ఏఎస్ఐ మస్తాన్ మరియు పోలీస్ సిబ్బందితో వాహనాలు తనిఖీ చేశారు అనంతరం రికార్డులు పరిశీలించి లేనివారికి జరిమానా విధించారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనదారులు సురక్షితంగా గమ్యస్థానం చేరాలని సూచనలు చేశారు.




# 12న జేఆర్ సిల్క్ ఫ్యాక్టరీ వద్ద ధర్నాకి పిలుపు

**ఏపీ చేనేత కార్మిక సంఘం**
**జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటనారాయణ**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పవర్లూమ్స్ కి వ్యతిరేకంగా స్థానిక నేతన్న విగ్రహం దగ్గర నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకటస్వామి, చేనేత సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెన్నంపల్లి శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు చట్టా రవి, పట్టణ కార్యదర్శి రవికుమార్ ఏఐటీయూసీ నాయకులు రమణ మాట్లాడుతూ ధర్మవరం అంటే చేనేత పరిశ్రమ కి పెట్టింది పేరు అని, అలాంటి చేనేత పరిశ్రమ నేడు తీవ్ర సంక్షేమంలోకి కూరుకుపోయింది అని అన్నారు. ఈ చేనేత పరిశ్రమ తీవ్ర సంక్షోభంలోకి కూరుకు పోవడానికి ప్రధానమైన కారణం గత ప్రభుత్వంలో పాలకులు పవర్ లూమ్స్ మగ్గాలను విచ్చలవిడిగా ప్రోత్సహించి చేనేత కార్మికుల ఉపాధిపై దెబ్బ కొట్టారు అని తెలిపారు. 11 రకాల రిజర్వేషన్ చట్టం అమలులో ఉన్న వాటిని తుంగలో తొక్కి, విచ్చలవిడిగా చేనేత రకాలను మరమగ్గాలలో చేనేత రకాలను నేసి, చేనేత కార్మికుల ఉపాధి మీద తీవ్ర ప్రభావం చూపిందని అన్నారు. వీటిని అరికట్టాల్సిన ఎన్ఫోర్స్మెంట్ అధికారులు మూడు నెలలకు ఒకసారి, ఆరు నెలలకు ఒకసారి ధర్మవరం వచ్చి ఒకటి రెండు మగ్గాలపై కేసులు నమోదు చేస్తున్నారు తప్ప వాటిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు అని మండిపడ్డారు. వీటిని అలుసుగా తీసుకొని కొంతమంది బడా బాబులు ధర్మవరంలో జెర్ సిల్క్ ఫ్యాక్టరీ పేరుతో పవర్ లూమ్స్ ఫ్యాక్టరి ఏర్పాటుచేసి, చేనేత కార్మికులకు ఉపాధి కల్పిస్తామని చెప్పి, చట్ట విరుద్ధంగా ఇతర రాష్ట్రాల నుంచి తక్కువ వేతనాలకు కార్మికులను పిలిపించి, వారికి ఉపాధి కల్పించడమే కాకుండా చట్ట విరుద్ధంగా వైలేషన్ చేస్తున్న కూడా అధికారులు పట్టీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు అని మండిపడ్డారు. ఎన్ఫోర్స్మెంట్ అధికారులు జెర్ ఫ్యాక్టరీలో తనిఖీలు చేశామని, అక్కడ ఎలాంటి వైలేషన్ జరగలేదని పై అధికారులకు నివేదిక ఇవ్వడం చూస్తుంటే లోలోపల ఫ్యాక్టరీ యజమాన్యం ఎన్ఫోర్స్మెంట్ అధికారులు కుమ్మక్కు అయ్యారు అనడంలో ఎలాంటి సందేహం లేదని అన్నారు.. అలాగే కొంతమంది బడా బాబులు కూడా ఇలాంటి ఫ్యాక్టరీలు మూడో నాలుగో ఏర్పాటు చేసే విధంగా సన్నాహాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సమాచారం ఇలాంటి ఫ్యాక్టరీలు ఏర్పాటు అయితే ధర్మవరంలో చేనేత పరిశ్రమ పూర్తి కనుమరుగవుతుందని అన్నారు. చేనేత మంత్రి సవితమ్మ చేనేత మంత్రిగా బాధ్యతలు తీసుకొని, మూడు నెలలు కావస్తున్నా ఇంతవరకు ధర్మవరంలో పర్యటించలేదు అని తెలిపారు. మరో మంత్రి సత్య కుమార్ ఎలక్షన్ ముందు ధర్మవరంలో పవర్ లూమ్స్ మగ్గాలను కట్టడి చేసి, చేనేత పరిశ్రమకు పూర్వ వైభవం తేస్తామని హామీ ఇచ్చారని ఇప్పటికైనా చేనేత మంత్రి సబితమ్మ, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ ధర్మవరంలో చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటిని పరిష్కరించే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. ఇకనుండి చేనేత కార్మికులు ఆత్మహత్యలు, ఆకలి చావులకు గురైతే వారి పాపం ఎన్ఫోర్స్మెంట్ అధికారులుదే అని అన్నారు. అలాగే ఈనెల 12వ తేదీన నాగలూరు వద్దగల జేఆర్ సిల్క్ ఫ్యాక్టరీ దగ్గర పెద్ద ఎత్తున జిల్లాలో ఉన్న చేనేత కార్మికులు ఇతర ప్రజా సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేపడతామని వారు హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో చేనేత సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు ఆదినారాయణ బాబు, శ్రీధర్, శ్రీనివాసులు, ఓబులేసు, బాల రంగయ్య, సురేష్, చేనేత కార్మికులు పాల్గొన్నారు.

**నేటి నుంచి అటల్ బిహారీ**

# వాజ్ పేయి క్రికెట్ టోర్నమెంట్



**ధర్మవరం మేజర్ న్యూస్:** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మరియు ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ గార్ల పుట్టినరోజు సందర్భంగా, మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్పాయ్ క్రికెట్ టోర్నమెంట్ గురువారం నుంచి ప్రారంభిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ టోర్నమెంటు 16 వరకు సాగుతుందన్నారు. ఈ క్రికెట్ పోటీలు పట్టణములోని కాలేజీ గ్రౌండ్ మరియు ఆర్డిటి గ్రౌండ్లలో నిర్వహించబడుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ టోర్నమెంట్ కేవలం శ్రీ సత్య సాయి జిల్లా క్రీడాకారులకే పరిమితం అన్నారు. టోర్నమెంట్ యొక్క ఫైనల్స్ సెప్టెంబర్ 16న జరుగుతుందని విజేతకు రూ.1 లక్ష నగదు బహుమతి, రన్నరప్‌కు రూ.50,000 అందజేయబడుతుందన్నారు. జిల్లా క్రికెట్ క్రీడాకారులు ఈ ప్రత్యేక అవకాశాన్ని వినియోగించుకోవాలని నిర్వాహకులు కోరారు.

## పేదలకు కంటి వెలుగును ప్రసాదించడమే లక్ష్యం

**- యువర్ ఫౌండేషన్ ప్రతినిధులు**




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పేదలకు కంటి వెలుగులు ప్రసాదించడమే మా లక్ష్యము అని యువర్స్ ఫౌండేషన్ అధ్యక్షులు షీలా నాగేంద్ర, కార్యదర్శి జయరాం,కోశాధికారి బండి నాగేంద్ర, క్యాంపు చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు ఎన్టీఆర్ సర్కిల్లో గల నేత్రాలయ ఐ క్లినిక్ లో యువర్స్ ఫౌండేషన్, జిల్లా అందత్వ నివారణ సంస్థ శ్రీ సత్య సాయి జిల్లా వారి సౌజన్యంతో, నేత్రాలయ ఐ క్లినిక్ వారి సహకారం, పుష్పగిరి కంటి ఆసుపత్రి కడప వారిచే ఉచిత కంటి వైద్య శిబిరమును నిర్వహించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కంటిపట్ల జాగ్రత్తలు తీసుకోవాలని, కంటిని నిర్లక్ష్యం చేస్తే కంటి చూపు పోయే ప్రమాదం ఉందని తెలిపారు. కంటి ఆపరేషన్లను ఆరోగ్యశ్రీ, ఈహెచ్ఎస్ కారుల ద్వారా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ శిబిరంలో 60 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా అందులో 45 మంది కంటి ఆపరేషన్లకు ఎంపిక కావడం జరిగిందని తెలిపారు. వీరందరికీ ఉచిత రవాణా ఖర్చుతో పాటు ఉచిత భోజనము వసతి, ఆపరేషన్ నిర్వహిస్తూ ఉచితంగా అద్దాలను కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగరాజా చారి, డాక్టర్. బి వి. సుబ్బారావు, చాంద్ భాషా, పోలా ప్రభాకర్, ఓవి ప్రసాద్, గర్రె రమేష్ బాబు తదితర సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజలు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలి

**- నూతన ట్రాఫిక్ ఎస్ఐ ఎస్ వెంకట్ రాముడు**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ట్రాఫిక్ నియమ నిబంధనలు తప్పక ప్రజలు పాటించినప్పుడే ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉండవని నూతన ట్రాఫిక్ ఎస్ఐ-ఎస్. వెంకటరాముడు తెలిపారు. ఈ సందర్భంగా వారు ధర్మవరం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో ఎస్సైగా పదవీ బాధ్యతలను చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ తాను పుట్టపర్తి మహిళ పోలీస్ స్టేషన్ నుంచి బదిలీగా ధర్మవరం ట్రాఫిక్ ఎస్ఐగా అటాచ్మెంట్ గా ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు. పోలీస్ స్టేషన్లోని ఉద్యోగుల సమన్వయంతో ట్రాఫిక్ ను నియంత్రణ చేస్తానని తెలిపారు. సీటు బెల్టు, హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, మద్యం సేవించి డ్రైవింగ్ చేయరాదని, సెల్ఫోన్తో డ్రైవింగ్ చేయరాదని, మైనారిటీ పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని తెలిపారు. ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించని వారందరికీ కూడా జరిమానాలు విధించడం జరుగుతుందని తెలిపారు. పట్టణంలో వాహనదారులు అతివేగంగా వెళ్ళరాదని, బాటసారులను గమనిస్తూ, ముందు వెళ్లే వాహనాలను గమనిస్తూ, సుఖవంతమైన ప్రయాణం చేయాలని తెలిపారు. ట్రాఫిక్ నియమ నిబంధనలు ప్రజల కొరకేనని వారు తెలిపారు. డ్రైవింగ్ చేసే ప్రతి వాహనదారుని వద్ద లైసెన్సు, వెహికల్ కు సంబంధించిన అన్ని ఆధారాలు ఉండాలని తెలిపారు. ఇందులో భాగంగానే తాము తనిఖీ చేసే సమయంలో అవి చూపించాలని తెలిపారు. కాబట్టి ప్రజలు వాహనదారులు ట్రాఫిక్ నియంత్రించుటలో తమ సహాయ సహకారాలు అందించాలని తెలిపారు.

# హెూంగార్డు కుటుంబానికి ఆర్థిక సాయం



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని దొరిగల్లు గ్రామానికి చెందిన హెూంగార్డు ఆంజనేయులు బుధ వారం తెల్లవారు జామున అకస్మాత్తుగా మృతిచెందారు. సత్యసాయి జిల్లా హెూంగార్డు ఇంచార్జ్ చంద్రశేఖర్ బాధిత కుటుంబాన్ని పరామ ర్శించి అండగా ఉంటా మని తెలిపారు. దొరిగుల్లు చెందిన ఆంజనేయులు బత్తల పల్లి పోలీస్ స్టేషన్లో హెూమ్ గార్డ్ గా విధులు నిర్వహిస్తున్నారని, ఆయన మృతి చెందడంతో పెద్దదిక్కు కోల్పోయిన కుటుంబా నికి అండగా ఉంటామని, వారి కుటుంబానికి ప్రభుత్వం నుంచి అంగాల్సిన అన్ని సౌకర్యాలు అందించడానికి కృషి చేస్తామన్నారు. అనంతరం దహన సంస్కారాల నిమిత్తం తక్షణ సాయంగా పదివేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ ఏఎస్ఐ షామీర్ భాషా, హెడ్ కానిస్టేబుల్ రామాంజనేయులు, జిల్లా హెూంగార్డ్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయ కులు భాష తదిత రులు పాల్గొన్నారు.

**టిడిపి నాయకులు పరామర్శ**

మృతిచెందిన హెూంగార్డు ఆంజనే యులు కుటుంబాన్ని కుటుంబాన్ని తెలుగుదేశం మండల కన్వీనర్ కరణం ప్రభాకర్, క్లస్టర్ ఇంచార్జ్ మనోహర్, ఐటీడీపీ రాజు, రాజేష్, నారాయణస్వామి తదితరులు పరామర్శించారు. హెూంగార్డు కుటుం బానికి ప్రభుత్వం నుంచి అందే సహాయ సహకారాలను అందించడానికి కృషి చేస్తామని వారు తెలిపారు.

## సత్యసాయి జిల్లా అంబేద్కర్ గురుకుల పాఠశాలలకు

# అదనపు సీట్లు మంజూరు చేయాలి

**- సీట్లు మంజూరు చేస్తే 212 మంది ఎస్సీ నిరుపేద విద్యార్థులకు మెరుగైన విద్య, వసతి**

**- కలెక్టర్ చొరవ చూపాలని ఆల్ ఇండియా ఎస్సీ,ఎస్టీ ఐక్యవేదిక విజ్ఞప్తి**

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** సత్యసాయి జిల్లా పరిధిలోని ఎనిమిది అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లోని 6,7,8 తరగతుల్లో అదనపు సీట్లు మంజూరుకు ఆక్కడ జిల్లా కలెక్టర్ చొరవ చూపి రాష్ట్ర సోసైటి కార్యాలయ సెక్రటరికి ప్రత్యేక లేఖ రాసి అనుమతులు మంజూరుకు కృషి చేయాలని అల్ ఇండియా ఎస్సీ,ఎస్టీ వేదిక నాయకులు బుధవారం ఒక ప్రకటనలో కోరారు. ఉమ్మడి జిల్లా కో ఆర్డినేటర్ సత్యసాయి జిల్లాలోని అంబేద్కర్ గురుకుల పాఠశాలలకు అదనపు సీట్ల 212 భర్తీకి తొలుత నోటిఫికేషన్ విడుదల చేసి అనంతరం కొద్ది సేపటికే వెనక్కు తీసుకున్నారన్నారు. దీనిపై డిసివో, కార్యాలయ ఉద్యోగులను అడిగితే సత్యసాయి జిల్లా కలెక్టర్, రాష్ట్ర సోసైటి కార్యాలయ సెక్రటరి నుండి అదనపు సీట్ల భర్తీకి అనుమతి ఇవ్వలేదని, అందుకే సత్యసాయి జిల్లా నోటిఫికేషన్ రద్దయినట్లు చెబుతున్నారన్నారు. అదనపు సీట్లకు అనుమతులు రాకపోవడం ఎస్సీ నిరుపేద విద్యార్థులకు తీవ్ర నిరాశకు గురిచేసిందన్నారు. సీట్లు మంజూరు చేసి ఉంటే 212 మంది ఎస్సీ నిరుపేద గ్రామీణ విద్యార్థులకు అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో మెరుగైన విద్య,నాణ్యమైన వసతి లభించి ఉండేదన్నారు. అనంతపురము జిల్లా కలెక్టర్ డా.వినోద్‌కుమర్ చొరవతో ఈ జిల్లాలోని ఎనిమిది అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో 5,6,7,8 తరగతుల్లో 189 అదనపు సీట్లు మంజూరయ్యాయని, ఇప్పటికే ప్రవేశ పరీక్ష నిర్వహించి సీట్ల భర్తీ పక్రియ జరుగుతుండం హర్షనీయమన్నారు. సత్యసాయి జిల్లాలో కూడా కరువు, పేదరికం పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఎస్సీ నిరుపేద విద్యార్థుల భవిష్యత్ గురించి ఆలోచించి సత్యసాయి జిల్లా అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో అదనపు సీట్లు మంజూరు చేయడానికి ప్రత్యేక కృషి చేయాలని ఆల్ ఇండియా ఐక్యవేదిక కమిటి నాయకులు సత్యసాయి జిల్లా కలెక్టర్‌ను కోరుతున్నారు. రాష్ట్ర అంబేద్కర్ గురుకులాల సోసైటి సెక్రటరి స్పందించి అదనపు సీట్లు మంజూరు చేసి ఎస్సీ నిరుపేద విద్యార్థులకు ఉన్నత చదువులు చదువుకోవడానికి అవకాశం కల్పించాలని వారు కోరుతున్నారు.

## శ్రీ కృష్ణదేవరాయ ఉద్యాన కళాశాలలో

# విద్యార్థులు ఉపాధ్యాయులకు క్రీడా పోటీలు..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం శ్రీ కృష్ణ దేవరాయ ఉద్యాన కళాశాలలో అసోసియేట్ డీన్ గా పనిచేస్తున్న డాక్టర్. ఎన్. నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం డాక్టర్ సర్వేపల్లి రాధకృష్ణన్ జయంతి సందర్భంగా బి. ఎస్సి హార్టికల్చర్ విద్యార్థులు ఉపాధ్యాయులకి రకరకాల ఆటల పోటీలు నిర్వహించారు. ఇందులో ముఖ్యంగా బెలున్ ఆట, మ్యూజికల్ చైర్స్, లెమన్ స్పూన్ లాంటి ఆటలు నిర్వహించారు. ఈ ఆట పోటిల్లో లెమన్ స్పూన్ లో మొదటి బహుమతిగా డాక్టర్. రామాంజినేయులు రెండవ బహుమతిగా డాక్టర్. అనిల్ కుమార్, మూడవ బహుమతిగా డాక్టర్. శివరూప్ విజయం సాధించారు.అంతేగాక లెమన్ స్పూన్ లో స్త్రీల కోటాలో మెదటి బహుమతిగా దీపిక, రెండవ బహుమతిగా డాక్టర్. సౌమ్య, మూడవ బహుమతి గా డాక్టర్. పవిత్ర విజయం సాధించారు. ఇంకా బెలూన్ ఆట లో మొదటి బహుమతి గా డాక్టర్. రామాంజినేయులు, డాక్టర్. సతీష్ రెండవ బహుమతిగా డాక్టర్. సౌమ్య, దీపిక, మూడవ బహుమతిగా ఆనంద్, ఓబిలేసు విజయం



సాధించారు. మ్యూజికల్ చైర్స్ లో మొదటి బహుమతిగా ప్రసాద్, రెండవ బహుమతిగా డాక్టర్. పూర్ణిమ మూడవ బహుమతిగా డాక్టర్ రామాంజినేయులు విజయం సాధించారు. ఈ పోట పోటీ కార్యక్రమంలో బోధన, బోధనేతర సిబ్బంది తో పాటుగా విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఐఏబీ సమావేశాన్ని నిర్వహించి నీటి పంపకాలు చేయాలి

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : జిల్లా ఇరిగేషన్ అడ్వైజరి బోర్డ్ (ఐఏబీ) సమావేశాన్ని వెంటనే ఏర్పాటు చేసి హెచ్ఎల్సీ, హంద్రీనీవాల ద్వారా నీటి పంపకాలు చేసి జిల్లాలోని ఆయకట్టుతో పాటు అన్ని చెరువులకు నీరు ఇవ్వాలని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సి. మల్లికార్జున బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. తుంగభద్ర జలాశయంలో పూర్తిస్థాయి నీటిమట్టం నిండుగా ఉందని,జిల్లాలో ప్రధాన నీటి వనరైన హెచ్ఎల్సీ కెనాల్‌కు నీరు విడుదల చేస్తున్నారన్నారు. హెచ్.ఎల్.సి కింద ఉన్న రైతులు వివిధ రకాల పంటలు సాగు చేయటానికి సిద్దమవుతున్నారని, గత 20 సంవత్సరాలుగా లేనివిధంగా ఈ సంవత్సరంలో తుంగభద్రకు భారీగా వరద నీరు వచ్చి చేరిందన్నారు. దురదృష్టవశాత్తు 19వ గేటు కొట్టుకొనిపోయిన టిబి బోర్డు ఆంధ్రప్రదేశ్ , కర్ణాటక ప్రభుత్వాలు చొరవతో కన్నయ్య నాయుడు కృషి వల్ల 70 టీఎంసీలు నీరు నిల్వ చేయడంతో రైతుల ఆశలు చిగురించాయన్నారు. మరోపక్క శ్రీశైలంలో పూర్తిస్థాయి నీరు నిల్వఉందని, హంద్రీ నీవా నుండి నీటి పంపింగ్ జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ చొరవ చూపి ఐఏబి సమావేశాన్ని వెంటనే నిర్వహించి నీటి పంపకాలు చేసి జిల్లా రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు.

## రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని 9 నుంచి నిరసనలు

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని వెంటనే అమలు చేయాలని రైతులతో సంతకాలు సేకరించిన ఈనెల 9 నుండి 23 వరకు గ్రామ సచివాయాలు, మండల కేంద్రాల్లో ఏపీ రైతు సంఘం జిల్లా కమిటి ఆధ్వర్యంలో నిరసన తెలుపనున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక గణే నాయక్ భవన్‌లో ఏపీ రైతు సంఘం జిల్లా కమిటి సమావేశం జిల్లా అధ్యక్షులు తరమెల నాగరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ సచివాలయాల ఎదుట ధర్నాల అనంతరం 25న కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా చేయనున్నట్లు తెలిపారు. రైతులకు పంట పెట్టుబడి సాయం రూ.20,000 వెంటనే జమ చేయాలని, గత ఖరీఫ్‌లో పంటలు నష్టపోయిన రైతులకు ఇన్సూనూరెన్స్ వెంటనే ప్రకటించాలని, వ్యవసాయ మోటార్లకు స్మార్ట్ మీటర్లు అమర్చాడాన్ని వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి శివారెడ్డి విరుపాక్షి రాజారాంరెడ్డి జిల్లా కమిటీ సభ్యులు రెడ్డిపల్లి శ్రీనివాసులు ఇల్లూరు నల్లప్ప సంగప్ప రాప్తాడు పోతులయ్య బి చంద్రశేఖర్ రెడ్డి రమేష్ నారాయణరెడ్డి జగన్నాథ్ రెడ్డి పాల్గొన్నారు.




## ఉద్యోగులు విరాళాలు ఇవ్వాలని విజ్ఞప్తి

**- ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయ్ భాస్కర్**




అనంతపురం విద్య మేజర్ న్యూస్ : రాష్ట్రం లో వరద బాధితుల సహాయార్థం సామజిక బాధ్యత గా ఉద్యోగులందరూ స్వచ్ఛందంగా విరాళాలు ఇచ్చి బాధితులను ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయ్ భాస్కర్ ఉద్యోగులందరినీ పత్రికాముఖంగా కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతం లో ఎన్నాడూ లేనంతగా విజయవాడ, అమరావతి పరిసర ప్రాంతాలను వరదలు ముంచెత్తడం వల్ల ఎంతోమంది నిరాశ్రయులు కావడం జరిగిందని, కనీస అవసరాలు తీరక చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇటువంటి క్లిష్ట పరిస్థితులు ఉన్నాకూడా ఉద్యోగులకు సకాలం లో జీతాలు మంజూరు చేయడం పట్ల ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఐ ఎ ఎస్, ఐ పి ఎస్, ఇతర అధికారులు, ఉద్యోగులు వరద బాధితుల సహాయర్థం చేస్తున్న కృషి చాలా అభినందనీయం అని అన్నారు. రాష్ట్ర ఉద్యోగులు సామజిక బాధ్యత గా స్పందించి ఇటువంటి విపత్కర పరిస్థితులను అధిగమించడానికి సిఎం సహాయనిధి కి విరివిగా విరాళాలు ఇవ్వాలని రాష్ట్ర ఉద్యోగులందరినీ కోరారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు వెంటనే సి ఎం సహాయనిధి కి తమ వంతు సహాయం చేయాలని పిలుపునిచ్చారు.

## కళ్యం ఆర్‌బికే వ్యవసాయ సహాయకుడు విధులకు డుమ్మా.!

డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని కళ్యం రైతు భరోసా కేంద్రంలో వ్యవసాయ సహాయకుడిగా పనిచేస్తున్న ఓం శివ ప్రకాష్ అను ఉద్యోగి విధులకు కొన్ని నెలలుగా డుమ్మా కొడుతూ, వ్యవసాయ అధికారిని మేనేజ్ చేసుకుంటూ, ఆయన విధుల్లో కనిపించడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. రైతు భరోసా కేంద్రంలో విధులకు ఉదయాన్నే వచ్చి ఆయన, ఒక గంట సేపు మాత్రమే




కనిపించి విధులకు డుమ్మా కొడుతూ, సొంత ఊరికి పయనమవుతున్నారు. రైతు భరోసా కేంద్రం దగ్గరకు ప్రజలు వచ్చి వేణు తిరుగుతున్న కూడా అక్కడున్న, ఇక్కడున్న అంటూ, ప్రజలను మభ్యపెడుతూ, ప్రజల్ని హెచ్చరిస్తూ, నేను రాను విధులకు ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి అంటూ సంబంధిత వ్యవసాయ అధికారి కూడా తెలియజేసిన ఆయన పైన చర్యలు తీసుకోకపోవడం పట్ల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు ఉదయం 9 గంటలకే రైతు భరోసా కేంద్రం దగ్గరకు విధులకు హాజరై, కేవలం గంట మాత్రమే ఉండి విధులనుంచి వెళుతున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. పలుమార్లు వసాయ ఉత్పాదాలు కోసం వచ్చి ప్రజలు వెను తిరుగుతున్నారు. అక్కడ వ్యవసాయ సంబంధించిన ఉత్పాదకుల కోసం వచ్చే రైతన్నలకు ఏదో ఒక మాట చెబుతూ పబ్బం గడుపుతున్నాడు. ఇదే మన అడిగితే ప్రజలు, ఏదేమైనా చేసుకోండి అంటూ ప్రజలనే ఇబ్బందులకు గురి చేస్తున్నాడు. నేనే మండల వ్యవసాయ అధికారి నన్ను ఎవరు అడ్డుకునేది అంటూ ఘాటు వ్యాఖ్యల చేశాడు ప్రజల దగ్గర ఇలాంటి ఉద్యోగి మాకు వద్దు బాబోయ్ అంటూ గ్రామస్తులు , ప్రజలు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వ్యవసాయ అధికారులు ఆ ఉద్యోగి ఓం శివ ప్రకాష్ పై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## కంప్యూటర్ చోరీ.. నిందితుడు అరెస్ట్

నల్లమాడ, మేజర్ న్యూస్: నల్లమాడ పోలీస్ సర్కిల్ కార్యాలయం లో గత నెల ఆగస్టు 20న కంప్యూటర్ చోరీకి గురైన విషయం తెలిసింది. కేసు నమో దు చేసి దర్యాప్తు చేయడం జరిగిందని, అందులో భాగంగానే కంప్యూటర్ చోరీ చేసిన సాయికుమార్ అనే వ్యక్తిని బుధవారం నల్ల మాడ వైఎస్ఆర్ సర్కిల్లో అదుపులోకి తీసుకొని అరెస్టు చేసినట్లు సీఐ నరేందర్ రెడ్డి, ఇన్చార్జ్ ఎస్ఐ వెంకటనారాయణ విలేకరుల సమా వేశంలో తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి పుట్టపర్తి కోర్టుకు హాజరుపర చగా కోర్టు రిమాండ్ విధించినట్లు వారు పేర్కొన్నారు. త్వరితిగతిన కేసును సేదించిన పోలీసులను అభినందించారు. ఏఎస్ఐ వెంకట రాముడు, హెడ్ కానిస్టేబుల్ శంకర్ బాబు, సత్య నారాయణ, నాగరాజు, కానిస్టేబుల్ మధు ఉన్నారు.



# ఉద్యానవన పంటల సాగులో ఆదర్శంగా నిలవాలి : కలెక్టర్



**ధర్మవరం మేజర్ న్యూస్:** తక్కువ పెట్టుబడి తో అధిక లాభాలు వచ్చే విధంగా ఉద్యానవన పంటలు పై ఎక్కువ ఆసక్తి చూపాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ రైతులకు సూచించారు. మంగళవారం ధర్మవరం నియోజకవర్గం పరిధిలోని, నాగులూరు వద్ద రైతు వెంకటేశ్వర్ రెడ్డి మామిడి తోట అల్లనేరేడు తోట, మామిడి తోటల లో అంతర్ పంటలైన టమేటా, గోంగూర, మునగ, మిరప పంటలను పరిశీలించారు, బత్తలపల్లి మండలంలోని దాదా సాహెబ్, హిదయ తుల్లా, చీని తోట పంటలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి చంద్రశేఖర్, ఏపీఎంఐపి పిడి సుదర్శన్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రైతులతో మాట్లాడుతూ ప్రభుత్వం ఇస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకుని అభివృద్ధి చెందాలని తెలిపారు. ఉద్యాన పంటలలో మంచి ఫలితాలు సాధించి మరింత ఆర్థిక అభివృద్ధి చెంది నలుగురికి ఆదర్శంగా నిలవాలని అన్నారు. అంతర్ పంటలు సాగు చేస్తున ధర్మవరం మండలం గోట్లూరు పంచాయతీకి చెందిన వెంక టేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పది ఎకరాల పొలంలో ఎంఐ డి హెచ్ పథకం ద్వారా డ్రిప్ ఇరిగేషన్ పథకం ద్వారా అంతర్ పంటలు వేసి మామిడి, నేరేడు, టమేటా, మునగ పంటల సాగు చేయుచున్నానని తెలిపారు. బోరులో నీరు తక్కువగా ఉంది అందుకు నేను ఉద్యానవన పంట లపై ఆసక్తి చూపుతున్నానని కలెక్టర్‌కి వివరించారు. అంతకుమునుపు వేరుశనగ ,కంది, పంటలు వేసి నష్టాలు చూడడం జరిగిందని తెలిపారు. మామిడి మొక్కల మధ్య దూరం ద్వారా టమాటా పంటను వేశానని, డ్రిప్ కంపెనీ, సబ్సిడీ వివరాలను జిల్లా అధికారుల నుండి తెలుసుకొని వారి ద్వారా మంచి పంటలు పండించుచున్నానని జిల్లా కలెక్టర్ కు రైతు వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ బత్తలపల్లి మండలంలోని దాదాసాహెబ్ చీనీ పంటను కలెక్టర్ పరిశీలించారు . అనంతరం జిల్లా కలెక్టర్ రైతు తో మాట్లాడుతూ చీని పంటను ఎందుకు వేశావని అడగగా వేరుశనగ తో ఆదాయం తక్కువగా ఉన్నందున ఉద్యానవన అధికారుల సహకారంతో చీని పంటను సాగు చేయడం జరిగిందని అని తెలిపారు. జిల్లా ఉద్యాన అధికారి, మోసంబి, మరియు సాత్ గుడి రకాల సాగులను తెలుసుకొని, మార్కెటు వివరాలను తెలుసుకొని, అనంతపురం మార్కెట్కు, బెంగళూరు మార్కెట్‌కు చీనీ పండ్లను పంపిణీ చేయుచున్నానని జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో, డివిజన్, మండల, ఉద్యానవన, మైక్రో ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

# మహిళలపై అత్యాచారాలు, దాడులు నిర్మూలించడం ప్రభుత్వాల బాధ్యత..

**– ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి రమాదేవి**

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** సమాజంలో రోజురోజుకి మహిళలు ఆడపిల్లలపై అత్యాచారాలు హత్యలు దాడులు పెరిగిపోతున్నాయని వాటిని నియంత్రించడం నిర్మూలించడానికి కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలదే బాధ్యత అని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ( ఐద్వా ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి రమాదేవి పేర్కొన్నారు. బుధవారం కేఎస్ఎన్ ప్రభుత్వ బాలికల డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో ఐద్వా ఆధ్వర్యంలో సెమినార్ నిర్వహించారు. దేశంలో చోటు చేసుకుంటున్న మహిళలపై దాడులు అత్యాచారాలు, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు, తదితర అంశాలపై సెమినార్ నిర్వహించారు. కె ఎస్ ఎన్ డిగ్రీ బాలికల కళాశాల విద్యార్థిని మాధురి అధ్యక్షతన వహించిన సెమినార్ కు ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి రమాదేవి, ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో మహిళలపై అత్యాచారాలు దాడులు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అరికట్టాల్సిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంఘటన జరిగినప్పుడు హడావిడి చేయడం తప్ప వాటిని నిర్మూలించడంలో నియంత్రించడంలో అలసత్వం వహిస్తున్నాయని విమర్శించారు. పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో కలకత్తాలో వైద్య విద్యార్థిని పట్ల జరిగిన దారుణ ఘటన దేశాన్ని కుదిపేసిందన్నారు. ప్రజల ప్రాణాలు కాపాడేందుకు విధులు నిర్వహించి నిద్రిస్తున్న జూనియర్ డాక్టర్ ను అగంతకులు అత్యాచారం చేసి హత్య చేశారని తెలిపారు. పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన చట్టం తన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి తెచ్చుకున్నట్లు ఉంది తప్ప బాధితులను రక్షించడానికి కాదన్నారు. అక్కడి రాష్ట్ర ప్రభుత్వం నిందితులకు మద్దతుగా నిలబడడం దుర్మార్గంగా ఉందన్నారు. గతంలో కేంద్రంలో కూడా కథవా, ఉన్నావ్, హత్రాస్, బిల్ కిస్ భాను తదితర కేసుల్లో కూడా ఇలాగే వ్యవహరించిందని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మహిళలపై అత్యాచారాలు హత్యలు దాడులు నియంత్రించడానికి మద్యం, డ్రగ్స్, సెక్సువల్ వీడియోలు వెబ్సైట్లు, సంపూర్ణంగా అరికట్టాలని డిమాండ్ చేశారు. డాక్టర్ సుమన మాట్లాడుతూ కలకత్తా ఆర్జె కర్ ఆసుపత్రి ఘటనలో అనేక లోపాలు కనిపిస్తున్నాయని అన్నారు. సమాజంలో మద్యం డ్రగ్స్ అరికడితే తప్ప అత్యాచారాలను అరికట్టలేమని దిశగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు. ఉమెన్ కోఆర్డినేషన్ కమిటీ బృంద మాట్లాడుతూ అమ్మాయిలు తమ కాళ్ళ మీద తాము నిలబడాలని అందుకు చదువు ఒక్కటే మార్గమని బాగా చదువుకోవాలన్నారు. తారసపడే మగపిల్లలు చేసే మోసాలకు గురి కావద్దని బంగారు భవిష్యత్తును సాధించుకోవడానికి కృషి చేయాలని కోరారు. రిటైర్డ్ ప్రిన్సిపల్ డాక్టర్ శశికళ మాట్లాడుతూ సమాజంలో బసవిని, జోగిని ఆచారాలు, కాపు పంచాయతీలు నేటికీ కొనసాగడం సమాజానికి సిగ్గుచేటుగా ఉందన్నారు. ఐద్వా రాష్ట్ర కోశాధికారి వి సావిత్రి మాట్లాడుతూ తమ పట్ల ఏదైనా సమస్యలు తలెత్తితే కళాశాల అధ్యాపకులు బృందానికి తెలియజేయాలని, తల్లిదండ్రులకు తప్పకుండా సమాచారం ఇవ్వాలని సూచించారు. విద్యార్థులలో మాట్లాడుతూ విద్యతోపాటు మహిళలకు సమాన హక్కుల కోసం పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకురాలు డాక్టర్ ప్రసూన, కేఎస్ఎన్ బాలికల డిగ్రీ కళాశాల అధ్యాపకులు రాజగోపాల్, అరుణ, మహిళా సంఘం నాయకురాలు కుమారి, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు శ్యామల, జిల్లా నాయకులు చంద్రిక, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఒతురు పరమేష్, మహిళ కన్వినింగ్ కమిటీ కార్యదర్శి రజిత, తదితరులు పాల్గొన్నారు.

## మాల మహానాడు నాయకులు ఆత్మీయ సమావేశం



కదిరి టౌన్, మేజర్ న్యూస్:పట్టణంలో బుధవారం మాల మహానాడు నాయకులు ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఇటీవల సుప్రీంకోర్టు ఎస్సీ ఉపకులాల వర్గీకరణను రాష్ట్రాలు చేసుకోవచ్చని తీర్పు ఇవ్వడం జరిగింది. రాష్ట్రంలో మాలలు అధిక శాతం జనాభా ఉన్నారని, అయినా కూడా ఈ తీర్పు వల్ల మాలలు ఉద్యోగ నియామకాలు, విద్యలో నష్టపోతారని సమావేశంలో చర్చించుకున్నారు. ఇప్పటికే మాల మహానాడు ఆధ్వర్యంలో జాతీయ నాయకులు తీర్పు పునః సంక్షించాలని సుప్రీంకోర్టులో కేసు వేయడం జరిగిందని నాయకులు సమావేశం లో పేర్కొన్నారు. తీర్పు నేపథ్యంలోనే ఈనెల 15న కదిరి లో రాష్ట్ర నాయకులు పర్యటన ఉంటుందని ఆ పర్యటన సైతం విజయవంతం చేయాలని పాల్గొన్న నాయకులంతా ఏకగ్రీవంగా తీర్మానించారు. కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు పిచ్చల రామచంద్ర, కొప్పుల రామచంద్ర, ప్రేమలత, బాలముని, కదిరప్ప, డి.సూర్యనారాయణ, శివయ్య, నవీన్, సూర్యనారాయణ ,నగేష్, నరేష్, లిఖిత్ కుమార్,వీరనారాయణ, శ్యామ్, పాల్గొన్నారు.

## అనంతలో క్రీడారంగం అభివృద్ధికి

# ఆర్డీటీ ప్రోత్సాహం ఎనలేనిది..

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురము జిల్లాలో క్రీడారంగం అభివృద్ధికి ఆర్డిటి సంస్థ అందిస్తున్న ప్రొత్సాహం ఎనలేనిదని సీనియర్ దళిత నాయకులు బీసీఆర్ దాస్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అనంతపురము జిల్లాలో కరువు నివారణ, పేదరిక నిర్మూలన కోసం ఆర్డిటి సంస్థను విన్సెంట్ ఫెర్రర్ స్థాపించారని కొనియాడారు. ఓ వైపు పేదలకు విద్య,వైద్య,గృహ నిర్మాణాలకు చేయూత నిస్తూనే మరో వైపు జిల్లాలోని క్రీడాకారులను ప్రోత్సహిస్తుందన్నారు. అనంతంలో ఆర్డిటి స్టేడియాన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో ఏర్పాటు చేసి జాతీయస్థాయి ట్రోఫిలను నిర్వహించడం గర్వకారణమన్నారు. ప్రస్తుతం ఆర్డిటి డైరెక్టర్ మంఛూ ఫెర్రర్‌తో ప్రత్యేక చొరవతో అనంత ఆర్డిటి స్టేడియంలో జాతీయజట్టు క్రికెట్ క్రీడాకారులతో దులిప్ నిర్వహించడం హర్షించదగ్గవిషయమన్నారు. ఈ ట్రోపి నిర్వహణలో జాతీయ స్థాయిలో అనంతపురముకు మంచి పేరు వస్తుందని తెలిపారు.

# గణేష్ ఉత్సవ కమిటీలు నిబంధనలు పాటించాల్సిందే – సీఐ ఈరన్న



యాడికి, మేజర్ న్యూస్ : మండల కేంద్రం ఎంపీడీవో సమావేశ భవనం నందు సీఐ ఈరన్న ఎంపీడీవో లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఆయా శాఖ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి, గణేష్ ఉత్సవ కమిటీలు, వినాయక మండపాల వద్ద తగు జాగ్రత్తలు తప్పకుండా పాటించాల్సిందేనని, ఆయా శాఖల అధికారుల సమన్వయంతో ఈ కార్యక్రమం నిర్వహించుకోవలసినదిగా సీఐ సూచించారు. వినాయక విగ్రహాలు ఎత్తు పరిమితికి లోబడి ఉండాలని, డీజేలు పెట్టరాదని సౌండ్ బాక్స్ లు మాత్రమే ఉపయోగించుకోవాలని, ఆధ్యాత్మిక పాటలు మాత్రమే మండపాల వద్ద పెట్టుకోవాలని, నృత్యాలు చేయరాదని, విద్యుత్ సమస్యలు తలెత్తకుండా విద్యుత్ అధికారులతో సహాయ సహకారాలు తీసుకోవాలని, తదితర పలు సూచనలను, సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సత్య సాయి మేనేజింగ్ ట్రస్టీ

# ఆర్‌జె రత్నాకర్ జన్మదిన వేడుకలు..



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : శ్రీ సత్య సాయి మేనేజింగ్ ట్రస్టీ ఆర్ జె రత్నాకర్ 54వ జన్మదిన వేడుకలను కురుబ సంఘం జిల్లా అధ్యక్షుడు, టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం సత్యమ్మ కూడలిలో ఈ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా సామకోటి ఆదినారాయణ భారీ గజమాలతో రత్నాకర్ కు జన్మదిన శుభాకాం క్షలు తెలిపారు. పట్టణ ప్రజల తో పాటు సమీప గ్రామాల ప్రజలు ఈ వేడుకలలో పాల్గొన్నారు. అనంతరం పట్టణంలోని సాయి నగర్ లో ఆ కాలనీవాసులు గంగాద్రి, సాయి ప్రసాద్ రత్నాకర్ జన్మదిన సందర్భంగా ఒక్కొక్కరు ఒక్కొక్క కేజీ కేక్ ను తీసుకువెళ్లి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లి లో సత్యసాయి భక్తుడు సతీష్ నాయక్ కుటుంబ సభ్యులు ఆ గ్రామంలో ఉండే వృద్ధులకు దాదాపు 100 మందికి చేతి కర్రలు పంపిణీ చేసి రత్నాకర్ జన్మదిన సందర్భంగా అందరిచేత శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపాలి టీలోని పెద్ద కమ్మవారి పల్లికి చెందిన ఊరు వాకిలి సురేష్ ఆధ్వర్యంలో పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున సత్యసాయిబాబా భక్తులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీకి శ్రీవారి పాదాల చిత్రపటం అందజేసిన రాయల్ గోపాల్



హిందూపురం మేజర్ న్యూస్: పట్టణంలో బుధవారం నిర్వహించిన వినాయక ఉత్సవాల శాంతి కమిటీ సమావేశానికి హాజరైన జిల్లా ఎస్పీ రత్న కి తిరుమల తిరుపతి శ్రీవారి పాదాల చిత్రపటం అందించిన పేట వెంకటరమణ స్వామి దేవాలయ మాజీ చైర్మన్ రాయల్ గోపాల్,ఈ సందర్భంగా రాయల్ గోపాల్ మొట్టమొదటిసారి జిల్లా ఎస్పీ రత్నని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి శ్రీవారి పాదాల మెమెంటో అందజేశారు.వినాయక చవితి ఉత్సవాలు జయప్రదం చేయడానికితమ వంతు కృషి చేస్తామనిఎస్పీతో రాయల్ గోపాల్ పేర్కొన్నారు.

# పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

### : వైద్యాధికారి డాక్టర్ తేజస్వి..



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఇంటి పరిసరాల్లో లభించే ఆకుకూరలు, కూరగాయలతో కూడిన పౌష్టికాహారమే తల్లి బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం ఒన గురుతోందని డాక్టర్ తేజస్వి, ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మావతి, హెల్త్ సూపర్వైజర్ సుశీలమ్మ అన్నారు. పోషణ మాతోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం నియోజకవర్గ పరిధిలోని వజ్రకరూరు మండలం కొనకొండ్ల ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం, మహాత్మా జ్యోతిరావు పూలే ప్రభుత్వ బీసీ బాలుర గురుకులం విద్యాలయం నందు డాక్టర్ తేజస్వి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాజా ఆకుకూరలు, కూరగాయలు తరచూ తినాలి, అప్పుడే పోషణ లోపం ఉండదన్నారు. మన ఆరోగ్యం మనం తీసుకునే ఆహారం మీద ఆధారపడి ఉంటుందన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించాలన్నారు. ఆహారంలో అన్ని పోషక పదార్థాలు సరైన మోతాదుల్లో ఉంటే అలాంటి ఆహారాన్ని పోషకాహారంగా భావించాలన్నారు. సాధారణంగా వ్యక్తి యొక్క శారీరక, మానసిక పెరుగుదల సక్రమంగా ఉండాలంటే ఆహారం ఎంతో అవసరం, అయితే శరీరం పనిచేయడానికి కేలరీలు, పెరుగుదలకు మాంసకృతులు, అన్ని రకాల విటమిన్లు, ఖనిజ లవణాల వంటి అనేక పోషక పదార్థాలు తగిన నిష్పత్తిలో లభిస్తేనే మనిషి ఆరోగ్యంగాను, ఉత్సాహంగానే ఉంటారని గుర్తు చేశారు. ఇలాంటివి మనం తినే ఆహారంలో లభిస్తాయని తెలిపారు. పోషక పదార్థాలు మనిషి వయసును బట్టి, చేసే పనిని బట్టి అవసరమైన మోతాదులో తీసుకోవాలని తెలిపారు. అదేవిధంగా స్త్రీ, పురుష అవసరాల్లో కూడా వ్యత్యాసం ఉంటుందని, శారీరకంగా కష్టపడి బరువు పని చేసే వారికి తేలిక పని చేసే వారి కంటే సుమారు 1 1/2 రెట్లు అధిక పోషక పదార్థాలు అవసరమని చెప్పారు. పెరిగే పిల్లలకు, గర్భిణీలకు, పాలిచ్చే తల్లులకు పోషక పదార్థాల అవసరం ఎక్కువ అని అవగాహన కల్పించారు. ముసలితనంలో శక్తి, కొవ్వు పదార్థాలు తక్కువ తీసుకోవాలి, యుక్త వయసులో ఆడవారికి ఇనుము అవసరం ఎక్కువ అని, మగ పిల్లల కండర పుష్టికి మాంసకృతులు అధికంగా తినాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ జోనాథన్, ఏఎన్ఎం లు పద్మావతి, భవ్య, ఉష, మౌనిక, ఎం ఎల్ హెచ్ పి లక్ష్మీకాంతమ్మ, మణీ, శ్రావణి, హెల్త్ అసిస్టెంట్ బాబావాలి, అంగన్వాడి కార్యకర్తలు, సహాయకులు, ఆశా, ఆరోగ్య కార్యకర్తలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కళాశాల విద్యార్థినిని అత్యాచారం చేసి హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టియు) జాతీయ కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు పశ్చిమ బెంగాల్ రాష్ట్రం కలకత్తా నగరంలో ఆగస్టు 9వ తారీఖున ఆర్ జి కర్ ప్రభుత్వ మెడికల్ కాలేజీలో పీజీ రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థిని అత్యంత అమానుషంగా గ్యాంగ్ రేప్ చేసి హత్య చేసిన సంఘటన పైన దేశవ్యాప్తంగా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మీద ఒత్తిడి చేసి అత్యాచారానికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ పోరాటాలు చేయడం జరుగుతున్నది. అందులో భాగంగానే ఐఎఫ్‌టియు జాతీయ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు పొట్టి శ్రీరాములు సర్కిల్లో అత్యాచారానికి గురైన మరణించిన జూనియర్ డాక్టర్ చిత్రపటం దగ్గర కొవ్వొత్తులతో నివాళులర్పించడం జరిగినది. పై సంఘటన మీద పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రభుత్వం వెంటనే స్పందించకపోవడం తీవ్ర నిర్లక్ష్యం చేయడంతో ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత రావడంతో సుప్రీంకోర్టు ఈ కేసును సుమోటోగా స్వీకరించి మమతా బెనర్జీ ప్రభుత్వాన్ని సీరియస్ గా హెచ్చరించి కేసును సిబిఐకి అప్పగించడంతో మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ సందీప్ గోస్ చేసిన అనేక ఆకృత్యాలు వెలుగులోకి రావడం జరుగుతున్నది. మహిళల రక్షణ కోసం నిర్భయ, ఫోక్సో చట్టాలు ఉన్న ప్రతిరోజు మహిళల మీద అత్యాచారాలు, లైంగిక వేధింపులు, ఈవ్ టీజింగ్ జరుగుతూనే ఉన్నాయి. మహిళల మీద జరుగుతున్న సంఘటనల మీద




నిర్లక్ష్యంగా వ్యవహరించే పోలీసుల మీద చర్యలు తీసుకోవాలి పై సంఘటనలు ఎక్కడైనా జరిగినప్పుడు మహిళలందరూ ఐక్యంగా పోరాడి ప్రభుత్వాల మీద ఒత్తిడి చేయడం ద్వారానే జూనియర్ డాక్టర్ అభయకు నిజమైన నివాళు లర్పించిన వారమైతామని తెలుపుతున్నామన్నారు. జూనియర్ డాక్టర్ అత్యాచార సంఘటనకు కార్కులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టియు) జిల్లా ప్రధాన కార్యదర్శి బి సురేష్, డివిజన్ కమిటీ సభ్యులు రఘునాథ్ రెడ్డి, జిలాన్, సత్తార్ కమిటీ సభ్యులు బాషా, విశ్వనాథ్, రామకృష్ణ నాయక్, నాగార్జున, షేక్షావలి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# భారంగా కాకుండా సేవగా భావించండి

### – అనంతపురం నగర పాలక సంస్థకు గుర్తింపు తీసుకురండి – నగర మేయర్ మహమ్మద్ వసీం సలీం

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** పారిశుద్ధ్య కార్మికులు భారంగా కాకుండా సేవగా భావించి వరద బాధితులకు సేవలు అందించాలని నగర మేయర్ మహమ్మద్ వసీం సలీం పారిశుద్ధ్య కార్మికులకు సూచించారు. విజయవాడ వరద ప్రాంతాల్లో సేవలు అందించేందుకై అనంతపురం నగర పాలక సంస్థ నుండి 100 మంది పారిశుద్ధ్య కార్మికులు,20 మంది శ్యానిటరి సెక్రటరీలు ప్రత్యేక బస్సులో బయలుదేరి వెళ్ళారు. . ఈ సందర్భంగా మేయర్ మహమ్మద్ వసీం డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కోగటం విజయ భాస్కర్ రెడ్డి లతో కలసి వారికి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా మేయర్ మహమ్మద్ వసీం మాట్లాడుతూ విజయవాడ వరద బాధితులకు బాసటగా నిలవాలన్న భావనతో అనంతపురం నగర పాలక సంస్థ 100 మంది పారిశుద్ధ్య కార్మికులతోపాటు 20 మంది శ్యానిటరి సెక్రటరీలను ప్రత్యేకంగా పంపించడం జరుగుతోందన్నారు. మీరం దించే సేవలతో అనంతపురం నగర పాలక సంస్థకు గుర్తింపు తీసుకురావాలని సిబ్బందికి ఈ సందర్భంగా మేయర్ వసీం సూచిం చారు. అనంతపురం నగరంలో రెండేళ్ల క్రితం వరద రావడంతో పారిశుధ్య కార్మికులు చేసిన సేవలు అమోఘమని ఈ సందర్భంగా గుర్తు చేశారు. విజయవాడలో కూడా అదే స్ఫూర్తితో పనిచేసి పారిశుద్ధ్యంలో తమ వంతు భాగస్వామ్యం కావాలన్నారు. అనంతపురం లోనే కాకుండా ఇతర ప్రాంతాల్లో కూడా సేవలు చేసే అవకాశం రావడం ప్రతి




కార్మికుడు అదృష్టంగా భావించాలన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు లాలూ,కమల్ భూషణ్, ఇన్చార్జి కమిషనర్ శ్రీహరిబాబు,డిప్యూటీ కమీషనర్ వెంకటేశ్వర్లు,ఎమ్ హెచ్ ఓ విష్ణుమూర్తి,శానిటరీ ఇన్‌స్పె క్టర్ ఆంజినేయులు,రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మురళి తోపాటు మున్సిపల్ ,సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# వరద బాధితుల సహాయార్థం విరాళాలు సేకరిస్తున్న ఎస్.వి జిఎం కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు..



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ లోని వివిధ ప్రాంతాల్లో వరద బాధితుల సహాయార్థం విరాళాల సేకరణ కోసం ... ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు వారం రోజుల పాటు కళ్యాణదుర్గం పట్టణం లోని పభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ ఎస్ వాలంటీర్లు విరాళాల సేకరణ ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో ఆర్డీవో డాక్టర్ రాణి సుస్మిత చేతుల మీద ప్రారంభించారు. వారం రోజులు ప్రణాళికలో భాగంగా.. బుధవారం ప్రభుత్వ కార్యాలయాలైన.. రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయం, తహసిల్దార్ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయం, ట్రెజరీ.... వివిధ బ్యాంకులలో ప్రతి ఒక్క పౌరుడు, ప్రతి ఒక్క ఉద్యోగి తోచినంత విరాళాలు ఇచ్చి తమ మానవతా దృక్పధాన్ని చాటుకున్నారు. వారం రోజుల్లో మొదటిరోజు వివిధ ప్రభుత్వ కార్యాలయాలు. రెండవ రోజు ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలు, మూడవరోజు ప్రభుత్వ,ప్రైవేటు ఆసుపత్రులు. నాల్గవ రోజు బస్టాండ్ పరిసర ప్రాంతాలు, ఐదవ రోజు– పట్టణంలోని షాపులు. ఆరో రోజు కోర్టు,పోలీస్ డిపార్ట్మెంట్ జైలు శాఖ, ఏడవ రోజు పట్టణంలోని ప్రముఖ ప్రాంతాల్లో విరాళాలు సేకరించు చున్నట్లు కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ కె.శ్రీధర్ తెలిపారు. ఈ విరాళాల సేకరణ కార్యక్రమంలో అధ్యాపకులు శేషయ్య, సూర్య నాగిరెడ్డి, శ్యాం ప్రసాద్, గురు మోహన్,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# పేదల స్థలాలను ఆక్రమించుకుంటే కఠిన చర్యలు

### – జగనన్న కాలనీని సదర్శించిన ఎమ్మెల్యే కందికుంట

కదిరి, మేజర్‌న్యూస్ : మున్సిపల్ పరిధిలోని 35 వార్డు యర్రగుం ట్లపల్లి జగనన్న కాలనీలో పేదలకు సెంటు భూమి ఇచ్చిన స్థలంను గుత్తేదారులు ఆక్రమించుకొని నిర్మాణాలు చేపడుతున్నట్లు పత్రికలలో రావడం జరిగింది. దీనిపై ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ స్పం దించారు. బుధవారం యర్రగుంట్లపల్లి కాలనీని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ సందర్శించారు. కాలనీ వాసులతో మాట్లాడారు. గుత్తేదారులు పేదలకు ఇచ్చిన సెంటు స్థలాన్ని ఆక్రమించుకొని నిర్మించుకొంటున్నారు, ఎవరు కట్టడాలు చేపడుతున్నారు? అన్న విషయాలను కాలనీ ప్రజలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఆక్రమణ చేసి, నిర్మించుకొంటున్న వారిపై చట్ట పరంగా చర్యలు తీసుకొంటామని తెలిపారు. పేదల స్థలాలు ఆక్రమిస్తే కఠినంగా చర్యలు చేపడుతామని హెచ్చరించారు. ఎమ్మెల్యే వెంట హౌసింగ్ అధికారులు, పట్టణాధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, ఇతర నాయకులు ఉన్నారు.



# గణేష్ చతుర్థి రోజు ఉపయోగించే 21 రకాల

## ఏక విశంతి పత్రాలు.. ఔషధ మొక్కలు



**అనంతపురం విద్య మేజర్ న్యూస్**

వినాయక చవితి, భారతీయుల అతి ముఖ్యమైన పండుగలలో ఇది ఒక పండుగ. ఈ పండుగను బాద్రపద మాసము శుక్ల చతుర్థి హస్త నక్షత్రం రోజున జరుపుకుంటారు. వినాయక ప్రతిమను రూపొందించడానికి కేవలం కొత్త మట్టినే ఎంచుకొని దానితో ప్రతిమను చేయాలి.తర్వాత దానికి 21 రకల పత్రాలతో పూజ చేయాలని శ్రీ కృష్ణ దేవరాయ ఉద్యాన కళాశాల అధ్యాపకులు పేర్కొన్నారు.

గణేష్ చతుర్థి కి ఉపయోగించే 21 రకాల పత్రులు అనేవి సాధారణమైన పత్రులు కావు. ఇవన్నీ మహాత్మ్యమైన శక్తివంతమైన దివ్య ఔషధాలు.ఈ పత్రులను వినాయక చవితి పండుగ రోజే కాకుండా మనకు ఏదయిన జబ్బు వచ్చినప్పుడు తరచుగా వాడుకోవాలి. ఈ మొక్కలు అన్ని ఏ అడవుల్లోనో ఉండేవి కావు. అన్ని మన చుట్టూ పెరుగుతున్న మొక్కలే. అంతేగాక 5 లేదా 9 రోజులు పూజ తర్వాత ఈ పత్రులను నిమజ్జనం తో పాటుగా నీటిలో వేయకుండా వాటిని నీడలో ఆరబెట్టిగాని ,పొడి చేసుకొని గాని , కొన్ని వాటిని బాగా ఉడకబెట్టి వాటి కషాయంని తయారుచేసుకోవాలి. మనకు ఏదయినా జబ్బు వచ్చినప్పుడు డాక్టర్ దగ్గరికి వెళ్లకుండా వీటిని సేవిస్తే మనకి ఎటువంటి రోగాలు రాకుండా ఆరోగ్యవంతంగా వుంటాము.21 రకాల గణేష్ చతుర్థికి ఉపయోగించే ఏక విశంతి పత్రాలు పూజకి చాలా విశిష్టమైనవి. ఈ 21 రకాల పత్రాలు గురించి వివిధ రకాల గ్రంథాల్లో ప్రస్తావించారు.



డాక్టర్. ఎన్. నారాయణ రెడ్డి
అసోసియేట్ డీన్
శ్రీ కృష్ణ దేవరాయ ఉద్యాన కళాశాల, అనంతపురం



డాక్టర్. ఎల్.నాగిరెడ్డి
అసిస్టెంట్ ప్రొఫెసర్
పర్యావరణ శాస్త్ర విభాగం
శ్రీ కృష్ణ దేవరాయ ఉద్యాన కళాశాల, అనంతపురం

### సిద్ధి వినాయక పూజ పత్రాలు

**1.మాచిపత్రి (దవనం )**
ఈ మొక్క శాస్త్రీయనామం – ఆర్టిమిజియ పాలెన్స్ . ఇది ఆస్టరేసి కుటుంబానికి చెందినది. ఇది మంచి సువాసన గల పత్రి.దీన్ని దద్దుర్లు, తలనొప్పి, వాత నొప్పులు, మధుమేహం, ఉబ్బసం, మూర్చ వ్యాధుల నివారణకు వాడతారు.

**2.బృహతిపత్రి (వాకుడు )**
ఈ మొక్క శాస్త్రీయనామం – సోలానం సూరత్తేన్స్. ఇది సొలనేసి కుటుంబానికి చెందినది. దీన్ని దగ్గు, జలుబు, జ్వరం, మూత్రవ్యాధులు, నేత్రవ్యాధుల నివారణకు వాడతారు.

**3.బిల్వపత్రం (మారేడు )**
ఈ మొక్క శాస్త్రీయనామం – ఈగల్ మార్మిలస్. ఇది రూటేసి కుటుంబానికి చెందినది. దీన్ని జిగట విరేచనాలు, జ్వరం, మధుమేహం, కామెర్లు, నేత్రవ్యాధులు, రక్తహీనత, పగుళ్ళు మరియు గాయాలు మానడానికి వాడతారు.

**4.దుర్వయుగ్మము (గరిక )**
ఈ మొక్క శాస్త్రీయనామం – సైనోడాన్ డాక్టైలాన్. ఇది పోయేసి కుటుంబానికి చెందినది.ఇది గాయాలు మానడానికి, చర్మవ్యాధుల నివారణకు, ఉదర, మొలల నివారణకు వాడతారు.

**5.దత్తూరపత్రం (ఉమ్మెత్త )**
ఈ మొక్క శాస్త్రీయనామం – దత్తూర ఇనోక్సీయా. ఇది సొలనేసి కుటుంబానికి చెందినది.దీన్ని ఉబ్బసం, దగ్గు, శ్వాసకోశ సమస్యలు, చర్మవ్యాధులు మరియు కుక్కకాటు చికిత్సకి వాడతారు.

**6.అపమార్గ పత్రం (ఉత్తరేణి )**
ఈ మొక్క శాస్త్రీయనామం – అకిరాంథ్స్ ఆస్పెరా. ఇది అమరాంథేసి కుటుంబానికి చెందినది. దగ్గు, అస్తమాసమస్యలు తగ్గించడంలో, దీన్ని దంతాలు శుభ్రపరచడానికి వాడతారు.

**7.బదరి పత్రం (రేగు)**
ఈ మొక్క శాస్త్రీయనామం – జిజిఫస్ మారిటియన. ఇది రామినేసి కుటుంబానికి చెందినది.వీటిని చర్మ సమస్యలు, మలబద్ధకం,విరేచనాల నివారణకు వాడతారు.





**8.చూతపత్రం (మామిడి)**
ఈ మొక్క శాస్త్రీయనామం – మాంజిఫెరా ఇండికా. ఇది అనకార్డియేసి కుటుంబానికి చెందినది.నోటి దుర్వాసన, చిగుళ్ల వాపు సమస్యలను మామిడి ఆకు బాగా తగ్గిస్తుంది.మామిడి పండ్లలో బీటా కెరోటిన్ పుష్కాలంగా ఉంటుంది.ఇది అస్తమా నుండి ఉపశమనం కలిగిస్తుంది.

**9.కరవీర పత్రం (గన్నేరు)**
ఈ మొక్క శాస్త్రీయనామం – నీరియం ఓడోరం. ఇది అపోసైనేసి కుటుంబానికి చెందినది. గడ్డలు, పుండ్లు, గాయాలు తగ్గేందుకు ఈ మొక్క వేరు, బెరడును ఉపయోగిస్తారు.

**10.మరువక పత్రం (మరువం)**
ఈ మొక్క శాస్త్రీయనామం – ఒరిగానం మజోరాన. ఇది లామియేసి కుటుంబానికి చెందినది. ఈ ఆకులు సువాసనను వెదజల్లుతాయి. వీటి వాసన చూస్తే ఒత్తిడి వెంటనే తగ్గుతుంది.

**11.శమి పత్రం (జమ్మి)**
ఈ మొక్క శాస్త్రీయనామం -ప్రొసోఫిస్ సినరేరియా. ఇది మైమోసేసి కుటుంబానికి చెందినది. నోటి సంబంధ వ్యాధులు తగ్గించడంలో జమ్మి ఆకులు బాగా పనిచేస్తాయి.

**12.విష్ణుక్రాంత పత్రం (నీలపుష్పి)**
ఈ మొక్క శాస్త్రీయనామం – ఇవాల్వ్యులస్ అల్సినాయిడిస్. ఇది కన్వాల్వులేసి కుటుంబానికి చెందినది.దీన్ని నిద్రలేమి,దగ్గు, జ్వరం, విరేచనాలు,కడుపునొప్పి మరియు గాయాలు మానడంలో బాగా సహాయపడుతుంది.

**13.సింధువార పత్రం (వావిలాకు )**
ఈ మొక్క శాస్త్రీయనామం – వైటెక్స్ నిగుండో. ఇది వెర్బినేసి కుటుంబానికి చెందినది.కీళ్ల నొప్పుల సమస్యలు వున్న వారు. ఈ ఆకును వాడితే మంచి ఫలితం వస్తుంది.

**14.అశ్వత్థ పత్రం (రావి )**
ఈ మొక్క శాస్త్రీయ నామం –ఫైకస్ రెలిజియోస. ఇది మొరేసి కుటుంబానికి చెందినది. చర్మ సమస్యలకు రావి ఆకు బాగా పనిచేస్తుంది.

**15.దాడిమా పత్రం (దానిమ్మ )**
ఈ మొక్క శాస్త్రీయనామం – ప్యూనిక గ్రానేటం. ఇది ప్యూనికేసి కుటుంబానికి చెందినది. వాంతులు, విరేచనాలు అరికట్టడంలో దానిమ్మ ఆకులు బాగా సహాయపడతాయి.

**16.జాజి పత్రం (జాజి మల్లి )**
ఈ మొక్క శాస్త్రీయనామం –జాస్మినం ఆరిక్యులేటం. ఇది ఓలియేసి కుటుంబానికి చెందినది. చర్మ సమస్యలు వున్న వారు, స్త్రీ సంబంధ వ్యాధులకు ఈ ఆకులు మంచి ఔషధంగా పనిచేస్తాయి.



**17.అర్జున పత్రం (తెల్ల మద్ది )**
ఈ మొక్క శాస్త్రీయనామం – టెర్మినేలియా అర్జున. ఇది కాంబ్రిటేసి కుటుంబానికి చెందినది.రక్తం గుండెకు బాగా సరఫరా అవడానికి ఈ ఆకులు బాగా ఉపయోగపడతాయి అంతేగాక అల్సర్లు, మధుమేహం, దగ్గు,ఉబ్బసం,చర్మ వ్యాధుల నివారణకు ఈ ఆకులు బాగా సహాయపడతాయి.

**18.దేవదారు పత్రం(దేవదారు)**
ఈ మొక్క శాస్త్రీయనామం – సిడ్రస్ దియోధర. ఇది పైనేసి కుటుంబానికి చెందినది. ఇది చల్లని ప్రదేశాలు అనగా హిమాలయాలల్లో పెరుగుతుంది. ఈ మొక్క ఆకులను తెచ్చి ఆరబెట్టి తర్వాత ఆకులను నూనె లో వేసి కాచి చల్లార్చిన తర్వాత నూనె తలకు రాసుకుంటే మెదడు, కంటి సంబంధ వ్యాధులు రాకుండా ఉంటాయి. దేవదారు మాను నుండి తీసిన నూనె చుక్కలను వేడి నీళ్లలో వేసి ఆ నీటితో స్నానం చేస్తే శ్వాస సంబంధ సమస్యలు తొలిగిపోతాయి.

**19.తులసి పత్రం (తులసి)**
ఈ మొక్క శాస్త్రీయనామం -ఆసిమం శాంక్టమ్. ఇది లామియేసి కుటుంబానికి చెందినది.ఇది రోగ నిరోధక శక్తిని పెంచి, రక్తాన్ని శుద్ధి చేస్తుంది.అంతేగాక జలుబు, దగ్గును నివారిస్తుంది.

**20. గణికా పత్రం (కామంచి )**
ఈ మొక్క శాస్త్రీయనామం – సోలానం వర్జినియానం. ఇది సొలనేసి కుటుంబానికి చెందినది. ఇది దగ్గు, జ్వరం, తలనొప్పి, అస్తమా మరియు అతి మూత్ర వ్యాధికి ఈ ఆకులు బాగా పనిచేస్తాయి.

**21.అర్కపత్రం ( జిల్లేడు )**
ఈ మొక్క శాస్త్రీయనామం – కెలొట్రోపిస్ జైగాన్షియా. ఈ మొక్క ఆకులను నరాల బలహీనతకి , చర్మ వ్యాధుల నివారణకు వాడతారు.

పైన తెల్పిన 21 రకాల ఔషధ మొక్కలను గణేష్ చతుర్థి రోజే కాకుండా మనం నిత్యం మనకు ఏదయినా జబ్బు వచ్చినప్పుడు డాక్టర్ దగ్గరికి వెళ్లకుండా ఈ మొక్కలు కాషాయాన్ని గాని, మొక్కల పొడిని గాని సేవిస్తే మనం ఆరోగ్యంగా వుంటాము అని శ్రీ కృష్ణ దేవరాయ ఉద్యాన కళాశాల లో అసోసియేట్ డీన్ గా పనిచేస్తున్న డాక్టర్. ఎన్. నారాయణ రెడ్డి మరియు అదే కళాశాల లో పర్యావరణ శాస్త్రంలో సహాయ ఆచార్యులుగా పని చేస్తున్న డాక్టర్. ఎల్. నాగిరెడ్డి, హార్టికల్చర్‌లో సహాయ ఆచార్యులుగా పనిచేస్తున్న డాక్టర్. జీవన్. యు, ఎస్పిఎమ్ఎ లో సహాయ ఆచార్యులు గా పనిచేస్తున్న డాక్టర్. అనిల్ కుమార్. జి.ఎస్ తెలియజేశారు.

# స్పాంజ్ ఐరన్ పరిశ్రమలపై చర్యలు తీసుకుని రైతులకు న్యాయం చేయాలి..

## – ఏపీ రైతు సంఘం సిపిఐ డిమాండ్




**కనేకల్లు, మేజర్ న్యూస్ :** బొమ్మనహల్ మండలంలోని స్పాంజ్ ఐరన్ పరిశ్రమపై చర్యలు తీసుకొని రైతులకు న్యాయం చేయాలని బుధవారం తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్, ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చిరుతల మల్లికార్జున మాట్లాడుతూ నేమకల్లు గ్రామ సమీప నుండి హీర్ద్ హాల్ వరకు వెళ్లేదారిలో మధ్యలో 5 స్పాంజ్ ఐరన్ పరిశ్రమలు ఉన్నాయి. ఆ పరిశ్రమలు రాత్రింబవళ్లు నడుస్తుంటాయి కానీ ఆ పరిశ్రమల వల్ల వచ్చు దుమ్ము ధూళి వల్ల పరిశ్రమలకు దగ్గరగా ఉన్న రైతుల పంట పొలాలు పూర్తిగా దెబ్బతిని పంటలు చేతికి రాక పెట్టిన పెట్టుబడులు వెనక్కి రాక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అర కోరగా పండిన పంటలు కూడా కొనేనాథుడు లేడు. ఎందుకంటే అవన్నీ ఎర్రగా మట్టితో కూరుకుపోయి ఉంటాయి. ప్రతి ఒక్క రైతు పంట పొలంలో ఎకరాకు 40వేల నుండి 50 వేల రూపాయల వరకు పెట్టుబడి పెడుతున్నారు పెట్టిన పెట్టుబడి కూడా రాకుండా ఇంకా నష్టం వాటిలే పరిస్థితి ఉందన్నారు. వేరుశెనగ, మొక్కజొన్న, గోరుచిక్కుడు, శనగ, పత్తి మిరప కంది ఇలా రకరకాల పంటలు పెట్టుకుని జీవనం సాగించే పరిస్థితి రైతులది కానీ పరిశ్రమల నుండి వచ్చే కాలుష్యం వల్ల పంటలు పూర్తిగా దెబ్బతింటున్న ఈ విషయంపై రైతులు అనేకమార్లు పారిశ్రామల యాజమాన్యంతో చెప్పినప్పటికీ కూడా వారు పట్టించుకోవడం లేదు.

ఆ పరిశ్రమలలో ప్రభుత్వ నిబంధనలు కూడా సరిగా పాటించడం లేదు. పరిశ్రమలకు మేము వ్యతిరేకం కాదు, ఆ పరిశ్రమల వల్ల చాలామందికి ఉపాధి కూడా దొరుకుతుంది సంతోషం, కానీ పంట నష్టపోతున్న రైతులను పరిశ్రమ యాజమాన్యం ఆదుకోవాలి. గతంలో ఈ విషయమై ఆ పరిశ్రమలు ఏర్పడినప్పుడు దాదాపు పరిశ్రమలు ఏర్పడి 20 సంవత్సరాలు కాలంలో రైతులకు పంట నష్టపరిహారం కింద ఎకరాకు రూ.1800లు, రూ.2వేలు, రూ.2200లు ఇలా ఇచ్చి చేతులు దులుపుకున్నారన్నారు. కానీ గతంలో ఇచ్చిన డబ్బులు ఇప్పుడికి కూడా వారికి అనుకూలమైన వారికి మాత్రమే ఇస్తున్నారు. వారు ఇస్తున్న పంట నష్టపరిహారం డబ్బులు ఏ మాత్రం రైతులకు సరిపోవు. కావున ప్రభుత్వ నిబంధనల ప్రకారం పొల్యూషన్ నుండి ఏ మోతాదులో పంటలో నష్టపోతున్నాయో అంచనా వేసి ఎకరాకు 20 వేలు నుండి 30 వేల రూపాయల వరకు ఇవ్వాలని రైతులు రైతు సంఘం నాయకులు సిపిఐ పార్టీ డిమాండ్ చేశారు. గతం లో ఉన్న ఎమ్మార్వో మేడం కి కూడా వినతి ఇవ్వడం జరిగింది. వారు కూడా పంటలు పరిశీలన చేసి పొల్యూషన్ వల్ల రైతుల నష్టపోతున్నట్టు కూడా తెలియజేశారు. కానీ తర్వాత తహసిల్దార్ బదిలి అయినందువలన సమస్య అక్కడికి ఆగిపోయింది. తహశీల్దార్ కూడా ఈ సమస్యను పొలాల్లో వచ్చి పరిశీలన కూడా చేయడం జరిగింది అన్నారు. ఆ తర్వాత ఆర్డీవో కి పొల్యూషన్ అధికారి ద్రుష్టి కి కలెక్టర్ దృష్టికి కూడా తీసుకుపోవడం జరిగింది. కలెక్టర్ స్పందించి రైతులకు కచ్చితంగా న్యాయం జరుగుతుందని హామీ కూడా చేరని తెలిపారు.పొల్యూషన్ కంట్రోల్ అధికారులకు కూడా వినతి ఇవ్వడం జరిగింది వారు కూడా పంట పొలాలను పరిశీలించి వెళ్లడం జరిగింది. కానీ యాజమాన్యం మాత్రం రైతుల గురించి ఇంతవరకు ఏమాత్రం మాట్లాడకపోవడం బాధాకరం. కావున సమస్యని తహసిల్దార్ పరిష్కరించలని రైతులకు న్యాయం చేయలని రైతన్నలు ఎదురుచూస్తున్నారు.

175 అర్జీలు రైతులతో కలిసి తహశీల్దార్ కార్యాలయంలో 3 నెలల క్రితం కూడా ఇవ్వడం జరిగింది. కానీ ఇంతవరకు ఎలాంటి స్పందన లేదు వెంటనే ఆర్ డీ ఓ పొల్యూషన్ అధికారులు మైన్స్ అండ్ జియాలని అధికారులు వ్యవసాయ అధికారులు జిల్లా కలెక్టర్ త్వరిత గతిన ఈ సమస్యను పరిష్కరించలని లేని పక్షం జిల్లా వ్యాప్తంగా ఆందోళన కు పిలునిస్తాం మీరు స్పందించాని రైతులకు న్యాయం చేయని పక్షాన మీరు కార్యాలయాలు కూడా ముట్టడిస్తాం అన్నీ హేచ్చరిక చేస్తున్నాము. ఈ కార్యక్రమం లో పాల్గొన్న సీపీఐ రాయదుర్గం తాలూకా కార్యదర్శి నాగార్జున, ఉరవకొండ తాలూకా కార్యదర్శి మల్లికార్జున జిల్లా ఏఐటీయూసీ లీడర్ మల్లికార్జున, రాయదుర్గం తాలూకా ఏపీ రైతు సంఘం తిప్పేస్వామి, సీపీఐ నాయకులు గౌస్, దుర్గన్న, హనుమంతు, అంజి, నెమకల్లు, రైతులు క్రీస్టన్నయ్య, ప్రకాష్, అనంతమ్మ, ఖాసీంబి, లక్ష్మి, హనుమంత్రాయ్ మల్లప్ప, రామాంజి, వాసి గెరప్ప, హనుమంతు రైతులు తదితరులు పాల్గొన్నారు.



# పౌష్టికాహారంతోనే చిన్నారులకు ఆరోగ్యం

## – అనంతపురం అర్బన్ సిడిపిఓ లలితమ్మ

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : పౌష్టికాహారం తోనే చిలున్నారులకు ఆరోగ్యంగా ఉంటారని అనంతపురం అర్బన్ సిడిపిఓ లలితమ్మ స్పష్టం చేశారు. బుధవారం నగరంలోని మూడవ సెక్టార్ పరిధిలో పౌష్టికాహార మాసొత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు బాలింతలకు గర్భిణీలకు అందించాల్సిన పౌష్టికాహారం గురించి వివరించారు. రాణి నగర్ ఆశ మున్సిపల్ హై స్కూల్ పోషణ మాస ఉత్సవాలు సిడిపిఓ మేడం లలితమ్మ, సూపర్వైజర్ విష్ణువర్ధన్, మూడవ సెక్టార్ నందు నిర్వహించడం అయినది , అంగన్ వాడి టిచర్లు లక్ష్మి నరసమ్మ, శేషామ్మ, సుహాషిని, కూమారి, అందరు పాల్గొనడం అయినది. టీచర్ పెద్దన్న విజయలక్ష్మి ఏఎన్ఎం ఆశా పాల్గొన్నారు.

# క్రీడాకారిణికి ఎమ్మెల్యే ప్రశంస..



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కొండాపురం తైక్వాండో క్రీడాకారిణి యశాశ్విని రెడ్డి జాతీయ స్థాయి తైక్వాండో పోటీలకు ఎంపిక కాగా, వారికి ఆర్థిక సహాయం అందించి అలాగే ఎక్కువ మోతాదులో ఆర్థిక సహాయం కొరకు ప్రభుత్వానికి లేఖ రాసిన ఎమ్మెల్యే బండారు శ్రావణి. ఈ కార్యక్రమం లో శింగనమల టీడీపీ సీనియర్ నాయకురాలు బండారు లీలావతి పాల్గొన్నారు.

# ఘనంగా తెదేపా సీనియర్ నేత కాదలూరు మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

## – జననేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన తెలుగు తమ్ముళ్లు, అభిమానులు

డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : తెదేపా సీనియర్ నేత, హీరేహాళ్ మండల క్లస్టర్ ఇంచార్జ్ కాద లూరు మోహన్ రెడ్డి 57వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఘనంగా ఆయన స్వగృహంలో అభిమానులు మధ్య పూల మాలలు వేసి, శాలువాలతో ఆయనను సత్కరించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా మండలంలోని తెదేప శ్రేణులు, తన అభిమానులు తన స్వగృహం కి పెద్ద ఎత్తున తరలివచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అభిమానులు నాయకులు మాట్లాడుతూ జననేతకు జన్మదిన శుభాకాంక్షలు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో భవిష్యత్తులో ఉన్నత పదవులను అలంకరించాలని తమ అభిమానులు నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో దొడగట్ట రామాంజనేయులు, ఎంపీటీసీ సభ్యుడు గంగాధర,పలు గ్రామాల నుంచి తరలివచ్చిన అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

